# ఇంటర్మీడియట్, పదవ తరగతి వార్షిక పరీక్షలను పక్బందీగా నిర్వహించాలి

**సమీక్షా సమావేశం లో జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్**




2 లో..


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
మంగళవారం 27, ఫిబ్రవరి 2024





# ప్రజలకు అరుందతి నక్షత్రం చూపుతున్న కాంగ్రెస్

- దేశం ముందుకుపోవాలంటే మోడీ మళ్ళీ రావాలి
- బి.ఆర్.ఎస్ నాయకులపై కేసు నమోదు చేసే దమ్ములేని ముఖ్యమంత్రి రేవంత్
- మరో 3 నెలల్లో కాంగ్రెస్ ఎం.ఎల్.ఏలు గ్రామాల్లో తిరగలేని పరిస్థితి..

సత్తుపల్లి సభలో బీజెపి శాసనసభ పక్ష నేత వేలేటి మహేశ్వర రెడ్డి..



2 లో..

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్** మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటి అమల్లో ప్రజలకు అరుంధతి నక్షత్రం చూపిస్తుందని బీజెపి శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వరరెడ్డి ఆరోపించారు. బిజెపి విజయ సంకల్పయాత్ర సోమవారం సత్తుపల్లి చేరుకుంది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో బీజెపి శాసనసభ పక్ష నేత వేలేటి మహేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ ఎటువంటి అభివృద్ధి కనిపించడం లేదని, సాక్షాత్ ఉప ముఖ్యమంత్రి హెూదా ఖమ్మం జిల్లాకు లభించినప్పటికీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పైసా నిధి జిల్లాకు రాలేదని విమర్శించారు. ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేయలేని పరిస్థితి వస్తుందన్నారు. మరో మూడు నెలల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు గ్రామాల్లో తిరిగే పరిస్థితి ఉండదన్నారు.పిసిసి అధ్యక్షుడి హెూదాలో రేవంత్ రెడ్డి కేసిఆర్ ప్రభుత్వాన్ని విమర్శించిన విషయం ప్రజలకు విధితమే అన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

**పోలీస్ కమిషనర్ కార్యాలయం లో నిర్వహించిన గ్రీవెన్స్ లో పోలీస్ నగర కమిషనర్ సునీల్ దత్**



3 లో..

## గ్రీవెన్స్ డే లో అందిన అర్జీలను సత్వరమే పరిష్కారం చేయాలి

**జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్**



3 లో..

## సోలార్ ప్లాంట్ ప్రారంభోత్సవంలో ఎం.ఎల్.ఏ డా.మట్టా



2 లో..

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

కొత్తగూడెం ఏరియాలో 10.5 మెగావాట్ల సోలార్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి సత్తుపల్లి శాసన సభ్యురాలు డా.మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్ హజరయ్యారు. కొత్తగూడెం పట్టణం సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో (కొత్తగూడెం ఏరియా)లో నిర్మించిన 10.5 మెగావాట్ల సోలార్ ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఆదివారం జరగ్గా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్,చేనేత,సహకార మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ఎం.ఎల్.ఏ డా.మట్టా రాగమయి దయానంద్ పాల్గొన్నారు.

## వైరా మార్కెట్ కమిటీ రేసులో పొంగులేటి అనుచరుడు...!

- 2015 నుంచి శీనన్నతోనే ప్రయాణం
- సేవా కార్యక్రమాల్లో తనది ప్రత్యేక గుర్తింపు
- కలెక్టర్ ఆర్ వి కర్ణన్ చేతులు మీదుగా ఉత్తమ సర్పంచ్ అవార్డ్ తీసుకున్న పరికపల్లి శ్రీనివాస్

2 లో..



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)** వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ పదవికి కొంత మంది ప్రయత్నం చేస్తున్నప్పటికి రెవిన్యూ శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అనుచరుడు ఆశిస్తున్నట్టు సమాచారం.

## ఆర్.జి.2 ఐ.టి. కంపెనీకి 32 మంది యస్.బి.ఐ.టి. విద్యార్థుల ఎంపిక



2 లో..

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ప్రముఖ బహుళజాతి సంస్థ ఆర్.జి.2. ఐ.టి. సొల్యూషన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి 32 మంది తమ కళాశాల విద్యార్థులు ఎంపికైనట్లు చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. కార్పోరేట్ డెవలప్మెంట్ ట్రైనీ ఉద్యోగాల కోసం నిర్వహించిన ఈ డ్రైవ్కు 168 మంది విద్యార్థులు హాజరైయ్యారని ఆయన వెల్లడించారు.

# ఇంటర్మీడియట్, పదవ తరగతి వార్షిక పరీక్షలను పక్బందీగా నిర్వహించాలి



ఖమ్మం (సూర్య బ్యూరో): పదవ తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అధికారులకు ఆదేశించారు. సోమవారం నూతన కలెక్టర్ సమావేశ మందిరంలో కలెక్టర్ పదవ తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలపై విద్యాశాఖ ఇతర శాఖల జిల్లా అధికారులుతో జిల్లా కో%--%ఆర్డినేషన్ కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రశాంత వాతావరంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలను నిర్వహించేలా పటిష్ట చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఫిబ్రవరి 28 నుండి మార్చి 19 వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు జరగనున్నాయని, జిల్లాలో మొత్తం 70 పరీక్షా కేంద్రాలలో 36578 మంది విద్యార్థులు పరిక్షలు వ్రాయనున్నారని అన్నారు. అలాగే మార్చి 18 నుండి ఏప్రిల్ 02 వరకు ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పదవ తరగతి పరీక్షలు జరగనున్నాయని, ఇందుకోసం జిల్లాలో 97 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి కేంద్రంలో సి.సి.కేమేరాల నిఘాలో పరీక్షలు కొనసాగుతాయని, ఎటువంటి మాల్ ప్రాక్టీస్ కు అవకాశం ఇవ్వకుండా పరీక్షలు సజావుగా నిర్వహించాలన్నారు. మారుమూల గ్రామాలనుండి విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని ఆయా రూట్లలో అవసరమైన బస్ లను నడపాలని ఆర్.టి.సి అధికారులను ఆదేశించారు. కేంద్రాలలో త్రాగునీరు, విద్యుత్ వంటి సదుపాయాలు కల్పించాలని, మెడికల్ సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు. విద్యార్థులు పరీక్షా సమయానికి ముందుగానే కేంద్రాలకు చేరుకునేలా చూడాలని, అలాగే పరీక్షా సమయం పూర్తీ అయినా తరువాతనే విద్యార్థులను బయటకు పంపాలన్నారు. స్మార్ట్ ఫోన్లు, మొబైల్స్, స్మార్ట్ వాచీలు ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు పరీక్షా కేంద్రాలలో అనుమతించరాదనీ సూచించారు. సిట్టింగ్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలనీ ఆదేశించారు. పటిష్ట బందోబస్తు మధ్యన ప్రశ్న, జావాబు పత్రాలను సంబంధిత కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. పరీక్షా సమయాలలో జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని, కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ అమలు చేయాలనీ అన్నారు. సమస్యాత్మక కేంద్రాలలో అదనపు పోలీసు బలగాలను ఏర్పాటుచేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పరీక్షలను నిర్వహించాలని, విధులలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవిబాబు, జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖరశర్మ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా॥సుబ్బారావు, విద్యుత్ శాఖ ఎస్ఈ సురేందర్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి వినోద్, డివిజనల్ పంచాయితీ అధికారి ప్రభాకర్, ఏసిపి సాంబయ్య, వైరా, సత్తుపల్లి మున్సిపల్ కమీషనర్లు సి.హెచ్.వేణు, రవిబాబు, పోస్టల్ శాఖ సూపరింటెండెంట్ బి.రవికుమార్, ఆర్టిసి డివిజనల్ మేనేజర్, జిల్లా కోశాధికారి సత్యనారాయణ, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

ఖమ్మం (సూర్య బ్యూరో)ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న గ్రీవేన్స్ కార్యక్రమం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆద్వర్యంలో సోమవారం నిర్వహించారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 22 బాధితుల ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించిన పోలీస్ కమిషనర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులో వృద్ధాప్యంలో వారసులు పట్టించుకోకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని పలు ఫిర్యాదు వచ్చాయి. అదేవిధంగా భూ వివాదాలు , కుటుంబ , వ్యక్తిగత సమస్యలతో పాటు ఆర్ధిక లావాదేవీలు , భార్యభర్తల సమస్యలపై వచ్చిన బాధితుల ఫిర్యాదులను పరిశీలించారు. ఫిర్యాదలపై క్షేత్రస్దాయిలో విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకొవాలని సంబంధిత పోలీస్ స్టేషన్ల ఎస్.హెచ్. ఓ,అధికారులకు ఆదేశించారు.

# ఆర్.జి.2 ఐ.టి. కంపెనీకి 32 మంది యస్.బి.ఐ.టి. విద్యార్థుల ఎంపిక




వీరిలో 32 మంది విద్యార్థులు తుది పరీక్షలో విజేతలుగా నిలిచి ఉద్యోగార్హత సాధించినట్లు ఆయన వెల్లడించారు. ఎంపికైన విద్యార్థులకు వార్షిక ఆధాయంగా 3.5 లక్షల రూపాయల వేతనం లభిస్తుందని ఆయన వివరించారు. భవిష్యత్తులోను తాము ఈ రకమైన ప్లేస్మెంట్లు సాధించేలా విద్యార్థులను అన్ని రంగాలలో నైపుణ్యం కలవారుగా తయారు చేస్తున్నామన్నారు. దీని కోసం అవసరమైన శిక్షణలతో పాటు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొనేలా అన్ని రకాల చర్యలను తీసుకుంటునట్లు తెలియచేసారు.
కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాఎం జి. ధాత్రి మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు కార్పోరేట్ ట్రైనీగా ఎంపిక్కవడం గర్వకారణం అని, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ప్రవేశ పరీక్షలలో వారు రాణించడం కార్పోరేట్ రంగానికి తగిన విదంగా వారు తర్ఫీదు పొందటం అబినందనీయమని అభిప్రాయపడ్డారు. 'మేనేజ్మెంట్, అధ్యాపక బృందంల పర్యవేక్షణలో యస్.బి.ఐ.టి. విద్యార్థులు ఈ విద్యాసంవత్సరంలో ఇప్పటి వరకు 210 మంది ఉద్యోగ అర్హత సాధించారని వెల్లడించారు. కళాశాల ప్రిన్సిపల్ డా॥ జి. రాజ్కుమార్ మాట్లాడుతూ ఆర్థిక మాన్యం వల్ల సాఫ్ట్వేర్ రంగం కుదేలు అయిన ప్రస్తుత తరుణంలో కూడా ఆర్.జి. 2 వంటి ఐటి బహుళజాతి కంపెనీలలో తమ విద్యార్థులు రాణించటం హర్షనియమన్నారు. జావా, పైథాన్ వంటి ఆదరణ కలిగిన కోర్సులలో తమ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణను ఇప్పించటం తద్వారా వారు రికార్డు ప్లేస్మెంట్స్ సాధించటం గర్వకారణం అన్నారు. ఆధునిక కోర్సులను కరికులమ్ తో పాటుగా ప్రత్యేక తరగతులను నిర్వహించామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఆర్.జి.2 ఐటి హెచ్.ఆర్. హెడ్. అవినాష్, సంస్థ ప్రతినిధులు గావిన్, ఇయాన్, అకిలేష్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాఎం కె. అమిత్ బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా॥ ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా॥ జె. రవీంద్రబాబు, డా॥ యస్. శ్రీనివాసరావు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అరుందతి నక్షత్రం చూపుతున్న కాంగ్రెస్





కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వాళ్లపై కేసులు ఎందుకు నమోదు చేయడం లేదని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఏర్పడిన అవినీతిపై సిబిఐ దర్యాప్తు జరిపే దమ్ము రేవంత్ రెడ్డికి ఉందా అని ప్రశ్నించారు. డిప్యూటీ సీఎం పదవి దళితుడికి దక్కినప్పటికీ దళితులకు న్యాయం జరగటం లేదని ఎద్దేవ చేశారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన నిరుద్యోగ భృతి ఏమైందన్నారు. మహిళలకు రూ.2500 పథకం ఎక్కడుం దన్నారు. కాంగ్రెస్ మోసపూరిత మాటలు నమ్మకుండా పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. దేశం ఇంకా ముందుకు వెళ్లాలంటే మళ్లీ మోడీ ప్రధానిగా రావాలని ఆయన తెలిపారు.ఆ దిశగా ప్రతి ఓటర్ ఆలోచించాలని కోరారు.కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమందర్ రెడ్డి,రాష్ట్ర నాయకులు ఈవి రమేష్, డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు, వినోద్ రావు, కొండపల్లి శ్రీధర్ రెడ్డి, నంబూరి రామలింగేశ్వరరావు, భూక్య శ్యామ్ నాయక్, భాస్కర్ణి వీరంరాజు,నాయుడు రాఘవరావు, పాలకొల్లు శ్రీనివాసరావు, పరసా రాంబాబు,సుదర్శన్ మిశ్రా, మట్టా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వైరా మార్కెట్ కమిటీ రేసులో పొంగులేటి అనుచరుడు...!

2015 సంవత్సరం నుంచి పొంగులేటన్న నేను ని వెంట ఉంటాను అంటూ మాటతోనే నమ్మకంగా పయనించాడు. నాటి నుంచి నేటి వరకు శీనన్న ఆశీస్సులతో ముందుకు సాగుతు ఆయనకు మండల స్థాయిలోనే గుర్తింపు. మండల పరిధిలోని పెద్ద మునగాల గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ పరికపల్లి శ్రీనివాసరావు. బీసీ వర్గానికి చెందిన ఆయన వృత్తి ధర్మంగా ఆర్ ఎం పి గా సేవాలుచేస్తూ అందరివాడిగా తలలో నాలుకగా ఉన్న తను 2019లో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో సర్పంచ్ గాపోటీచేసి 559 భారీ ఓట్లమెజారిటీతో గెలుపొందారు.నిత్యం ప్రజల్లో తిరుగుతూ ప్రజా సమస్యలపై అంకిత భావంతో పనిచేసే శ్రీనివాసరావు సేవలను గుర్తించి పొంగులేటి 2020 ఏడాది దిశ కమిటీ సభ్యుడిగా నియమించేందుకు పొంగులేటి కృషి చేశారు.2021సంవత్సరం లో జరిగిన పార్టీ సంస్థాగత ఎన్నికల్లో ఆపార్టీ తరుపున మండల ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు.పొంగిలేటి తనకు ఏ బాధ్యత వప్పచెప్పిన తప్పకుండా పనిచేసేవాడు.ముచ్చటగా మూడు సార్లు వైరా



నియోజకవర్గ ఎం ఎల్ ఏ ల గెలుపుతో తన వంతు కృషి చెప్పగానే చెప్పవచ్చు.ముగ్గురి ఎం ఎల్ ఎ లతో పనిచేసిన పరికపల్లి.శ్రీను పలు మార్లు ఏల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి వైద్య రీత్యా సేవలు చేశారు.పాలక వర్గ సభ్యులను,గ్రామస్తుల సలహా సూచనలతో గ్రామ పంచాయతీలో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారు. తను చేసినటువంటి అభివృద్ధి పనులు, గ్రామాలలో సామాజిక సేవ కార్యక్రమాలకు గాను ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డుకు ఎంపికైయ్యారు. దీంతో అప్పటి ఖమ్మం జిల్లా ఆర్వీ కర్ణన్ శాలువాతో సన్మానించి అవార్డును అందచేశారు. శీనన్నకి నమ్మిన బంటుగా వీరాభిమానిగా మండలంలో మంచి పేరు గుర్తింపు పొందిన నాయకుడు పరికపల్లి శ్రీనివాసరావు ఎల్లప్పుడు అందరికీ అందుబాటులో ఉండే నాయకుడు. ప్రజలకు ఆరోగ్యపరంగా కానీ ఆర్థికపరంగా ఎటువంటి ఇబ్బందులు కలిగినా నేనున్నానంటూ భరోసానిచ్చి సాయం చేయడంలో ముందుంటాడు. వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి కోసం పొంగిలేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అనుచరులు పలువురు పోటీపడుతున్నప్పటికీ కొందరి సహకారంతో చిత్తశుద్ధి అంకితభావం కలిగిన పరికపల్లికి పదవి దక్కే సూచనలు మెండుగా ఉన్నాయని జోరుగా ప్రచారం సాగుతుంది. 2023 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ గెలుపుకై కృషిచేసి కీలక పాత్ర పోషించారని అటు రెవిన్యూ శాఖ మంత్రి పో%శీ%గిలేటి,ఇటు ఎం ఎల్ ఏ రాందాస్ నాయక్ ఆశీస్సులు ఉంటాయని భావిస్తున్న పరికపల్లి వైరా మార్కెట్ చైర్మన్ పదవి వరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# సోలార్ ప్లాంట్ ప్రారంభోత్సవంలో ఎం.ఎల్.ఏ డా.మట్టా

ఈ సందర్భంగా ఎం.ఎల్.ఏ డా.మట్టా రాగమయి మాట్లాడుతూ సింగరేణి ద్వారా ఎన్నో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, గతంలో కొత్తగూడెంలో 37 మెగావాట్ల పవర్ ప్లాంట్ ఏర్పాటు చెయ్యడం జరిగిందని, 10.5 మెగావాట్ల సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలోని సింగరేణి ఏరియాల్లో కొన్ని సమస్యలు ఉన్నాయని,కిష్టారం గ్రామంలో అంబేద్కర్ కాలనీ,బిసి కాలనీ వాసులు సైలో బంకర్ లోడింగ్ పాయింట్ వద్ద వచ్చే దుమ్ము,దూళి వలన అనారోగ్యానికి లోనవుతున్నారని,నీరు కలుషితం వలన పలువురు క్యాన్సర్ వ్యాధితో చనిపోయిన సంఘటనలు,,చర్మ వ్యాధులు అనేక రోగాలు ప్రభలుతున్నాయని,బ్లాస్టింగ్ వలన చాలా ఇండ్లు దెబ్బతిన్నాయని తెలిపారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి ఇచ్చి,గ్రామాన్ని మరో చోటకి తరలించి పునరావాసం కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు,కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు,ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య,పినపాక ఎమ్మెల్యే పాయం వేంకటేశ్వర్లు ,వైరా ఎమ్మెల్యే మలోతు రామ్ దాస్ నాయక్ , కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు వేదికలో అంగన్వాడీ చిన్నారులకు ఆశ్రయం

**శిథిలావస్థకు చేరిన అంగన్ వాడీ భవనం బాలినేని విమల, నాయుడుల జ్ఞాపకార్థం రైతు వేదికను నిర్మించిన భాగం సోదరులు**





బోనకల్, సూర్య (మేజర్ న్యూస్): మండల పరిధిలోని గోవిందాపురం (ఏ) గ్రామంలోని అంగన్వాడీ భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో భవనం లోపల పైపెచ్చులు ఊడిపడుతుండడంతో చిన్నారులు భయాందోళన చెందతున్నారు. విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ నాయకులు భాగం నాగేశ్వరరావు చిన్నారుల పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని తమ తండ్రి ,చెల్లెలు భాగం నాయుడు, బాలినేని విమల జ్ఞాపకార్థం నాడు గ్రామంలో నిర్మించిన రైతు వేదికలోకి సోమవారం అంగన్వాడీ కేంద్రాన్ని గ్రామస్తుల సహకారంతో తరలించారు. అనంతరం భాగం నాగేశ్వరరావు చిన్నారులకు హార్లిక్స్, పండ్లు పంపణీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్త లక్ష్మీ మాట్లాడుతూ గదిలో పైపెచ్చులు ఊడి పడుతుండటంతో చిన్నారులు భయాందోళనకు గురవుతున్నారని, అంగన్వాడీ కేంద్రం పూర్తిగా శిథిలావస్థకు చేరిందని, చిన్నారులు ప్రమాద బారిన పడకూడదనే ముందుగా గ్రామానికి భాగం నాగేశ్వరరావును కలిసి సమస్యను విన్నవించగా నాడు గ్రామాభివద్ధికి సొంత ఖర్చులతో తాము నిర్మించిన రైతు వేదికలో అంగన్వాడీ కేంద్రాన్ని నడుపుకోవాలని సలహా ఇచ్చారన్నారు. అంగన్వాడీ భవన మరమ్మత్తుల కోసం నిధులు మంజూరు చేయాలని ఆళ్లపాడు ఎంపిటిసి పారా శ్రీదేవి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను కోరారు. 2019లో సుమారు నాలుగు లక్షల రూపాయల ఖర్చుతో సొంత స్థలంలో భాగం నాగేశ్వరరావు సోదరులు రైతు వేదికను రైతుల కోసం నిర్మించారని ప్రస్తుత రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ రైతు వేదికను నాడు ప్రారంభించారన్నారు. నాటి నుండి ప్రజలు ఈ వేదికను ఉపయోగించు కుంటున్నారన్నారు. రైతు వేదికలో అంగన్వాడీ కేంద్రం నడుపుకునేలా అవకాశం ఇచ్చిన భాగం సోదరులకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే రాగమయి

**బైక్ ని ఢీ కొట్టిన ఆటో నలుగురికి తీవ్ర గాయాలు. క్షతగాత్రులను పరామర్శించినమట్టా దయానంద్**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ మానవత్వం చాటుకున్నారు. తన కాన్వాయ్ లో ఖమ్మం వైపు ప్రయాణిస్తూ వియంబంజర్ గ్రామం సీతారామ పురం వద్ద రోడ్డు ప్రమాదం జరగడంతో తన కారుని ఆపి క్షతగాత్రులకు సహాయక చర్యలు చేపట్టి పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం అందించాలని చరవాణి ద్వారా వైద్యులను ఆదేశించారు. వివరాల్లోకి వెళితే...పెనుబల్లి మండలం వియం బంజర్ శివారులోని సీతారామాపురం పెట్రోల్ బంక్ వద్ద జాతీయ రహదారి పై బైక్ ని ఆటో ఢీ కొట్టిన ఘటనలో ముగ్గురి యువకులకు, ఒక మహిళకు తీవ్ర గాయాలు అయ్యాయి. తాళ్లపంట నుండి వియ్యం బంజర్ వైపు వెళుతున్న ఆగి ఉన్న బైక్ ని వెనుక నుండి ఆటో ఢీ కొట్టడంతో బైక్ పై ఉన్న తాళ్లపెంట గ్రామానికి చెందిన ఎస్ఐఎస్ యఫ్ జవాన్ కొత్తపల్లి రవి, సగుర్తి గోపాలకృష్ణ లకు తీవ్ర గాయాలు అయ్యాయి. బైక్ను ఢీకొన్న ఆటో బోల్తా కొట్టడంతో తల్లాడ మండలం రామానుజవరం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ పిల్లి నవీన్ కి తీవ్ర గాయాలు అయ్యాయి. ఆటోలో ప్రయాణిస్తున్న మహిళకు గాయాలవగా ఆమెను తిరువూరు ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిని ఎమ్మెల్యే రాగమయి దగ్గరుండి స్థానికులతో హుటాహుటిన 108 అంబులెన్స్ లో పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు. రోడ్డు ప్రమాద ఘటన తెలిసి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను విజ్ఞప్తి చేశారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకుడు 'సూర్యదేవర'



బోనకల్, సూర్య (మేజర్ న్యూస్): మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన బిఅర్ఎస్ పార్టీ నాయకుడు సూర్యదేవర సుధాకర్ ఆదివారం తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో నూతనంగా చేరిన సుధాకర్ కు ఆపార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెను వెంటనే ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ లో చేరినట్లు సుధాకర్ తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు, కలకోట పీఎసీఎస్ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు, మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు ప్రేమ్ కుమార్, యువజన కాంగ్రెస్ నాయకులు బండి పవన్ తదితరులు పాల్గొన్నారు.

## లారీ డీ కొని వ్యక్తి మృతి



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్** మండల పరిదిలోని బుగ్గపాడు గ్రామం లో విషాదం నెలకొంది.లారీ ఢీ కొని కల్లూరి దాస్(45) అక్కడికక్కడే మృతి చెందాడు.దాస్ ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు.సోమవారం గ్రామం లో నడుచుకుంటూ వెళ్తున్న దాస్ ను కార్పోరేషన్ చెందిన బ్యాంబొ లోడ్ తో సత్తుపల్లి వైపు వెళు న్న లారీ ఢీ కొట్టింది. లారి ముందు టైర్లు మృతుడి తలపై నుండి వెళ్ళటంతో అక్కడికక్కడే మృతి చెందాడు.దాస్ మృతితో గ్రామం లో విషాదం నెలకొంది.ఫారెస్ట్ కార్పొరేషన్ నుండి బ్యాంబో తరలించే లారీ డ్రైవర్ నిర్లక్ష్యంగా నడపటం వల్లనే ప్రమాదం జరిగిందని స్థానికులు తెలుపుతున్నారు.ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## వైరా అసిస్టెంట్ మోటారు వాహన అధికారిని మర్యాదపూర్వకంగాకలిసిన ఐక్యవేదిక నాయకులు



వైరాసూర్యమేజర్ న్యూస్:వైరా అసిస్టెంట్ మోటారు వాహన అధికారిగా భాద్యతలు స్వీకరించిన వరప్రసాద్ ని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో రవాణా శాఖ వైరా యూనిట్ కార్యాలయంలో కలిసి అధికారికి మిఠాయిలు తినిపించి శాలువాతో సత్కారరించినారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఐఖ్యవేదిక నాయకులు కంకణాల అర్జునరావు,సంపసాల వరదరాజు, ఓర్సు శ్రీనివాసరావు, నల్లగట్ల బాబు, పూర్ణకంటిరామారావు. తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రికి అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేయాలి

**కళ్యాణ మహొత్సవ వాల్ పోస్టర్లు ఆవిష్కరణ ఏర్పాట్ల సమీక్ష సమావేశంలో డాక్టర్ మట్టా దయానంద్**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**





మహాశివరాత్రి సందర్భంగా నీలాద్రిశ్వర ఆలయంలో స్వామి వారి కళ్యాణ మహొత్సవానికి అన్ని రకాల ఏర్పాట్లును పూర్తి చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజ్ఞప్తి చేశారు. మహాశివరాత్రి స్వామి వారి కళ్యాణ మహొత్సవ పోస్టర్లను ఆవిష్కరణ కార్యక్రమానికి డాక్టర్ మట్టా దయానంద్ హాజరై వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఆలయ మర్యాదలతో వేదమంత్రాలతో ఆలయ ఈవో రమణ ఆయనకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... నీలాద్రి ఆలయానికి స్వామి వారి దర్శనం భారీ సంఖ్యలో భక్తులు హాజరవుతారని సౌకర్యార్థం అన్ని రకాల ఏర్పాట్లు పూర్తిచేయాలని అన్నారు. ముఖ్యంగా మహిళలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అన్నారు. కోనేరులో ఎప్పటికప్పుడు నీటిని మార్చుతూ ఊరికి నీరు చేరకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని దేవాదాయ శాఖను విజ్ఞప్తి చేశారు. అవాంఛనీయ ఘటనలు, ట్రాఫిక్ అంతరాయం కలగకుండా పోలీసుశాఖ ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. సత్తుపల్లి రూరల్ సీఐ ఎన్ వెంకటేష్ మాట్లాడుతూ మహాశివరాత్రి రోజు స్వామి వారి కళ్యాణ మహొత్సవాన్ని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రజలు సహకరించి జయప్రదం చేసేందుకు పోలీసు శాఖకు సహకరించాలని కోరారు. అనంతరం ఆలయ ఆవరణంలోని కోతులకు ఆహారం అందించారు.ఈ కార్యక్రమంలో చీకటి నరసింహారావు, ఎస్సై కే వెంకటేష్, ఈవో రమణ, చీకటి రామారావు, మోరంపూడి బాబురావు, అలుగోజు చిన్నస్వామి, సూర్యదేవర రవికుమార్, ఎస్కే కరిముల్లా, గూడూరు మాధవరెడ్డి, మాలోతు రాధాకృష్ణ, ఈడ కమలాకర్ రావు, బొర్రా కోటేశ్వరరావు, పొట్లపల్లి వెంకటేశ్వరావు, మిట్టపల్లి కిరణ్ కుమార్, బెల్లంకొండ వెంకటయ్య, రాజబోయిన కోటేశ్వరావు, గోగినేని రమేష్, వంగా నిరంజన్ గౌడ్, వసుమర్తి విశ్వనాద్, కావిటి శ్రీను, కొప్పుల వెంకటేశ్వరరావు, కర్రి కమలాకర్, చిలుకు బత్తుల చెన్నారావు, గోదా చెన్నారావు, వేముల కృష్ణయ్య, ఇతర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల**





కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)- ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని పరిష్కారాన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

**- ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు కొన్ని :-**

ఎగ్గడి ఇందు, భర్త రాజేశ్వరరావు పెంట్లం గ్రామం అన్నపురెడ్డిపల్లి మండలం తాను సర్టిఫికేషన్ ఆఫ్ రేడియోగ్రఫీ అసిస్టెంట్ కోర్స్ చేసి ఉన్నానని, గత సంవత్సరం 22-09-23 న అశ్వరావుపేట ప్రభుత్వ ఆసుపత్రి నందు గల పోస్టుకు దరఖాస్తు చేసి ఉన్నానని, ఆ పోస్టు ఫిమేల్ కేటగిరీకి ఉండగా ఆ పోస్ట్ కి సంబంధించిన ఎటువంటి సమాచారం లేకుండా మరొక వ్యక్తిని కేటాయించారు. మెరిట్ లిస్టులో తానొక్కదాన్ని అర్హత కలిగి ఉన్నందున, తనకు రావాల్సిన పోస్టు ఇప్పించాలని, దరఖాస్తూ ను డిస్టిక్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ కు ఎండార్స్మెంట్ చేశారు. బి. కృష్ణ కరకవాగు గ్రామస్తుడు పాల్వంచ మండలం తాను 2023 సంవత్సరంలో కొత్తగూడెం లక్ష్మీదేవిపల్లి మండలంలోని రేగళ్ల, భానోజీ తండా ప్రాథమిక పాఠశాలల్లో మన ఊరు మనబడి కార్యక్రమం లో భాగంగా మేజర్, మైనర్ పనులు పనులు పూర్తచేసి ఏడాది గడుస్తున్నా, నేటివరకు రావాల్సిన బిల్లులు చెల్లించనందున తనకు న్యాయం చేయాలని, దరఖాస్తు చేస్తూ విజ్ఞప్తి చేసారు. దరఖాస్తును ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పంచాయతి రాజ్ కి ఎండార్స్మెంట్ చేసారు. ప్రజావాణి లో స్వీకరించిన అన్ని దరఖాస్తుల పరిష్కరానికి కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రవీంద్రనాథ్ డిఆర్డిఎ పిడి విద్యాచందన, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వానిది ముమ్మాటికి నమ్మక ద్రోహమే

**- కర్షకుల ఆర్తనాదాలు మోడీకి వినిపించడం లేదా..?**
**- దగా పడుతున్న ప్రతీ రైతు ఉద్యమ ఆయుధమై తిరగబడాలి**
**- ఢీల్లీ రైతాంగ ఉద్యమానికి యావత్ ప్రజలు అండగా నిలవాలి**
**-సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె.సాబీర్ పాషా**
**- సిపిఐ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా**






కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)-మూడు సాగు చట్టాల రద్దు కోరుతూ జరిగిన రైతాంగ ఉద్యమ సమయంలో రైతులకు ఇచ్చిన హామీని కేంద్రం విస్మరించి మోసం చేసిందని సిపిఐ భద్రాది జిల్లా కార్యదర్శి ఎస్కె.సాబీర్పాషా అన్నారు. సిపిఐ జాతీయ, రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా దేశ రాజదాని ఢీల్లీలో రైతాంగం నిర్వహిస్తున్న పోరాటానికి సంఘీభావంగా సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ ఉద్యమ సమయంలో రైతులపై పెట్టిన కేసులు ఉపసంహరించుకున్నట్లు హామీ ఇచ్చిన కేంద్రం సంబందిత రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన విధంగా ఆదేశాలు జారీ చేయలేదన్నారు. రైతు ఉద్యమంలో అమరులైన వారి కుటుంబాలకు నష్టపరిహారం విషయలో కేంద్రం మీనమేశాలు లెక్కిస్తోందన్నారు. పండించిన పంటలకు మద్దతు దర చెల్లిస్తామని హామీ ఇచ్చి ఇందుకోసం కమిటీని ఏర్పాటు చేస్తామని కేంద్రం ఇచ్చిన హామీ నెలల గడుస్తున్నా కమిటీని ఏర్పాటు చేయకుండా మోసం చేశారన్నారు. కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా చట్టాలను తీసుకువస్తూ ప్రజలు, కార్మికులు, ఉద్యోగులు, రైతాంగంపై కేంద్రం ముప్పెటదాడికి పూనుకుంటోందని విమర్శించారు. రెండు దఫాల బిజేపి పాలన పెట్టుబడిదారులకు, చార్ వ్యవ్యను పోతృహాన సాగిందని, సామాన్య, మధ్యతరగతి వర్గాలకు ఎలాంటి మేలు చేయలేదని ఆరోపించారు. కొత్త వ్యవసాయ సాగు చట్టాలు పెట్టుబడిదారులను మరింత కుఖేరులుగా మార్చే విదంగా రూపొందించారన్నారు. కేంద్రం పాలన అదాని, అంబానీ లాంటి కుఖేరుల కనుసైగల్లో నడుస్తోందని విమర్శించారు. దేశ సంపదను, కార్మికులు, కర్షకుల శ్రమశక్తిని కార్పోరేట్ శక్తులకు దోచిపెడుతూ దేశాన్ని తిరోగమణ బాట పట్టిస్తున్నారన్నారు. కేంద్రం చేతిలో దగాపడుతున్న రైతులు ఉద్యమ ఆయుధమై తిరగబడాలని, కేంద్రాకి వ్యతిరేకంగా ఢీల్లీలో రైతాంగం నిర్వహిస్తున్న సుధీర్గపోరాటానికి యావత్ భారత ప్రజలు బాసటగా నిలవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బందెల నర్సయ్య, కల్లూరి వెంకటేశ్వరరావు, ఎస్ డి సలీం, కె సారయ్య, రావులపల్లి రవికుమార్, వై.భాస్కర్ రావు, దేవరకొండ శంకర్, వి.పూర్ణచందర్ రావు, జి.రామకృష్ణ, వాసిరెడ్డి మురళి, భూక్యా దస్రు, గుగులోత్ రాంచందర్, గుండెపిన్ని వెంకటేశ్వర్లు, బంధం నాగయ్య, జి వీరాస్వామి, వట్టికొండ మల్లికార్జున్ రావు,. కందుల భాస్కర్, కంచర్ల జమలయ్య కేశవులు, పద్మజ, కె రత్నకుమారి, బండి నాగేశ్వర్ రావు, డి సుధాకర్, జక్కుల రాములు, గుల్ మీరా, ఎస్ ఫహీమ్, జడ శ్రీను, షమీమ్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి పాఠశాలలో ప్రపంచ ఆలోచన దినోత్సవం



ఇల్లందు, సూర్య(మేజర్న్యూస్)-సింగరేణి ఎయిడెడ్ ఉన్నత పాఠశాల ఇల్లందులో స్కౌట్స్ ఉద్యమ నిర్మాత బేడేన్ పావెల్ జన్మదిన వేడుకలు (వరల్డ్ తింకింగ్ డే) సోమవారం ఘనంగా జరిగాయి. కార్యక్రమములో ముఖ్య అతిధిగా ఏరియా జి.యం జాన్ ఆనంద్ స్కౌట్స్ అండ్ గైడ్స్ పతాకాన్ని ఆవిష్కరించి బేడేన్ పావెల్ దంపతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి సర్వమత ప్రార్ధనలు చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశాన్ని కాపాడేందుకు సరిహద్దుల్లో సైనికులు ఏ విధంగా రేయిం బవళ్ళు శ్రమిస్తారో, స్కౌట్స్ అండ్ గైడ్స్ సమాజంలోని రుగ్మతలను నిర్మూలించేందుకు కృషి చేయాలని, క్రమశిక్షణ, దేశభక్తి, జాతీయభావాలు, పెంపొందించుకొని బాలభటులుల సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ఉద్బోధించారు. అనంతరం బాలభటులు రూపొందించిన సాహస ప్రదర్శనలు ఆకట్టుకున్నాయని కొనియాడారు.వివిధ క్యాంపు లలో పాల్గొన స్కౌట్స్ అండ్ గైడ్స్ లకు ప్రశంసా పత్రాలు అందించారు. సింగరేణి ఎడ్యుకేషనల్ సంస్థ అందించిన ఎన్.సి.సి డ్రెస్ మెటీరియల్ ను అందజేశారు. అనంతరం 10 వ తరగతి విధ్యార్థులతో ముచ్చటించి పరీక్షాసమయంలో ఒత్తిడికి లోనవ్వకుండా తగు జాగ్రత్తలు తీసుకొని కష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయని తద్వారా తల్లిదండ్రులకు, పాటశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను ప్రోత్సాహించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి పాఠశాల కరస్పండేంట్ డి.జి.యం. (పర్సనల్) జి.వి.మోహన్ రావు, ప్రధాన ఉపాధ్యాయులు తిప్పర్తి వెంకటేశ్వర్లు, స్కౌట్ మాస్టర్ సంగాల సుధాకర్, గైడ్ క్యాప్టెన్ మేరి, ఉపాధ్యాయులు బొద్దుల శ్రీనివాస్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ కే.సాయిస్వరూప్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలీస్ జాగీలం 'దియా' ను అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు





కొత్తగూడెం క్రైమ్,సూర్య (మేజర్ న్యూస్) - మొయినాబాద్ లో ఎనిమిది నెలల పాటు ఐఐటిఏ బేసిక్ ట్రైనింగ్ పూర్తి చేసుకుని జిల్లాకు కేటాయించబడిన పోలీస్ జాగీలం దియా ను సోమవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తన కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. ప్రేలుడు పదార్థాలను కనుగొనడంలో ప్రత్యేకంగా శిక్షణ పొందిన దియా జిల్లా పోలీస్ శాఖలో సేవలందించేందుకు రావడం సంతోషకరమని అన్నారు. పోలీస్ జాగిలం దియా కు హ్యాండ్లర్ గా వ్యవహారిస్తున్న ఏఆర్ కానిస్టేబుల్ మహేందర్ ,ఇతర డాగ్ స్క్వాడ్ అధికారులు,సిబ్బందికి ఈ సందర్భంగా ఎస్పీ పలు సూచనలు చేశారు. ప్రస్తుతం జిల్లా పోలీస్ శాఖలో పనిచేస్తున్న 11 పోలీస్ జాగిలాలకు సంబంధించి పూర్తి వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. జాగిలాల సంరక్షణ,వసతి ఏర్పాట్లలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయ్ బాబు,అడ్మిన్ ఆర్ఐ రవి,ఎంటిఓ సుధాకర్, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు,హెూమ్గార్డ్స్ ఆర్ఐ నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 3న పల్స్ పోలియో కార్యక్రమం

-జిల్లాలో 925 పోలియో కేంద్రాలు ఏర్పాటు
-మార్చి 4,5 తేదీల్లో ఇంటింటికి వ్యాక్సినేషన్ ప్రక్రియ
-100 శాతం పల్స్ పోలియో చుక్కలు వేయడమే లక్ష్యం
-జిల్లా కలెక్టర్ ప్రియాంక అల






కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)– మార్చి 3న నేషనల్ ఇమ్యూనైజేషన్ డే సందర్భంగా మూడు రోజుల పాటు పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్య, జిల్లా అధికారులతో పల్స్ పోలియో పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 97,522 మంది ఐదేళ్ల లోపు చిన్నారులు ఉన్నారని వారందరికీ 100శాతం పల్స్ పోలియో చుక్కలు వేయాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఆదేశించారు. ఏదైనా కారణం చేత పల్స్ పోలియో చుక్కలు వేయని మిగిలిన చిన్నారులకు 4,5 తేదీల్లో ఇంటింటికి తిరిగి వ్యాక్సినేషన్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని పంచాయతీరాజ్, పోలీస్ శాఖ, ఐసీడీఎస్, విద్యాశాఖ, మున్సిపల్ శాఖ, ఆర్టీసీ, రైల్వే శాఖ, పబ్లిక్ రిలేషన్ శాఖ అధికారులు సహాయ సహకారాలు అందించాలన్నారు. అప్పుడే పుట్టిన శిశువు నుండి 5 సంవత్సరాల పిల్లల వరకు ప్రతి ఒక్కరికి రెండు చుక్కల పోలియో మందు వేయాలన్నారు. జిల్లాలో 925 పోలియో కేంద్రాలు, 38 సంచార పోలియో టీంలు, 33 ట్రాన్సిట్ టీం లను ఏర్పాటు చేశామని జిల్లా వైద్యాధికారి శిరీష కలెక్టర్ కు వివరించారు. పల్స్ పోలియో కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొనాలని, మారుమూల గ్రామాలు, కొండ ప్రాంతాలు, గిరిజన, మత్స్యకార ప్రాంతాల్లోని పిల్లలకు చుక్కలమందు అందేలా చూడాలన్నారు. అలాగే బస్టాండ్, రైల్వే స్టేషన్లో పోలియా బూత్లను ఏర్పాటుచేయాలని సూచించారు. పల్స్ పోలియోపై అవగాహన కొరకు విస్తృతంగా ప్రచారం చేయాలని, రద్దీగా ఉండే ప్రదేశాలు పోస్టర్లు, బ్యానర్లు ఏర్పాటు చేయాలని, అంగన్వాడి కార్యకర్తలు, ఆశ వర్కర్లు, పల్స్ పోలియో పై తల్లిదండ్రులకు అవగాహన పెంచాలని అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి పల్స్ పోలియోను విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు . ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రవీంద్రనాథ్, డిఆర్డిఓ పిడి విద్యాచందన, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మూడో సారి మోడీ సర్కారే

**-విజయ సంకల్ప యాత్రకు ప్రజల నుండి భారీ స్పందన**

**-6 గ్యారెంటీ ల అమల్లో కాంగ్రెస్ వైఫల్యం**

-బీజేపీ శాసనపక్ష నేత... ఏలేటి మహేశ్వర్ రెడ్డి



కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్) – కేంద్రంలో మూడోసారి రానున్నది మోడీ సర్కారే నని బిజెపి ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి స్పష్టం చేసారు. బిజెపి చేపట్టిన విజయ సంకల్ప యాత్రలో పాల్గొనేందుకు కొత్తగూడెం వచ్చిన ఆయన జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీలో మహిళలకు ఉచిత బస్ సర్వీస్, తప్ప చేసిందేమీ లేదని అన్నారు. అసెంబ్లీ సాక్షిగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ను నిరుద్యోగ భృతి 4 వేలు గురించి నిలదీస్తే ఆ హామీ ఇవ్వలేదని, అబద్ధాలు ఆడారని పేర్కొన్నారు. 100 రోజుల్లో హామీలన్నీ అమలు చేస్తామని మాయమాటలతో ప్రజలను నమ్మించి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ, రానున్న పార్లమెంటు ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు మరోసారి మాయమాటలకు తెరలేపిందని దుయ్యబట్టారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ళు ఇస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన మంత్రులు బట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు పై విరుచుకుపడ్డారు. కృష్ణ జలాల విషయంలో కేసీఆర్ ప్రభుత్వం లో ఉన్నప్పుడు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఏం మాట్లాడారో తెలంగాణ ప్రజలందరికీ తెలుసునన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా లో బిజెపి కి ప్రాతినిధ్యం లేకపోయినా సుమారు రూ 8 వేల కోట్లతో జాతీయ రహదారుల నిర్మాణం, భద్రాచలం టెంపుల్, కొత్తగూడెం రైల్వే స్టేషన్ అభివృద్ధి కి నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. తెలంగాణ వ్యాప్తంగా మొదలైన విజయ సంకల్ప యాత్ర లకు ప్రజల నుండి భారీ స్పందన లభించిందని, జిల్లాలో మొదటి రోజు ఆదివారం భద్రాచలం, మణుగూరు, పాల్వంచ, కొత్తగూడెం లో జరిగిన రోడ్ షోలు, బహిరంగ సభలకు ప్రజలు భారీ సంఖ్యల హాజరవుతూ మరోమారు మోడీ సర్కార్ రావాలని నరేంద్ర మోడీని ఆశీర్వదించారన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనులు సైతం నరేంద్ర మోడీ పాలన కోరుకుంటున్నారన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఖమ్మం ,మహబూబాబాద్ పార్లమెంటు స్థానాల్లో బిజెపి విజయకేతరం ఎగరవేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు కేవీ రంగా కిరణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, చాడ శ్రీనివాసరెడ్డి, జె. శ్రీకాంత్, బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రాజమౌళి, ఈవి రమేష్, మేఘనాథ్, నరేంద్రబాబు, చింతలంచెర్వు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## వైస్ ఎంపీపీ పై నెగ్గిన అవిశ్వాసం



**-కోరం పూర్తి అయిన తర్వాత హాజరైన టిఆర్ఎస్ ఎంపీటీసీ తాటి పూజిత.**

అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)– అశ్వాపురం మండల వైస్ ఎంపీపీ పై అవిశ్వాసం తీర్మానం వ్యకతం చేస్తూ జనవరి 30వ తేదీన ఆర్డీవో మంగీలాల్ కి ఎంపీటీసీలు నోటీస్ అందజేశారు. అట్టి అవిశ్వాసం పై సోమవారం అశ్వాపురంలో గల రైతు వేదికలో ఇంచార్జ్ ఆర్డిఓ సుమా హాజరై వైస్ ఎంపీపీ పై పెట్టినటువంటి అవిశ్వాసంపై బలపరీక్ష ప్రవేశపెట్టారు. ముత్తినేని సుజాత, కమటం నరేష్, గాదె జయ, కొమరం చిట్టెమ్మ, కురసా చిన్న ముత్తయ్య, ఎనిక రవి, బేతం రామకృష్ణ ఎనిమిది మంది ఎంపీటీసీలు చేతులెత్తి ఏకగ్రీవంగా అవిశ్వాసాన్ని ప్రకటించారు. ఎంపీపీ పై అవిశ్వాసం నెగ్గడంతో వైస్ ఎంపీపీఎన్నికపై పంచాయతీ రాజ్ కమిషనర్ కి ఈ నివేదికను పంపించినట్లు ఇన్చార్జి ఆర్డీవో తెలిపారు. తదుపరి పిఆర్ కమిషనర్ ఉత్తర్వులు మేరకు వైస్ ఎంపీపీ ఎన్నిక జరుగుతుందని ఆమె తెలియజేశారు.

–కోరం పూర్తి అయిన తర్వాత హాజరైన తుమ్మల చెరువు ఎంపీటీసీ.వైస్ ఎంపీపీ కంచుకట్ల వీరభద్రంపై ప్రవేశపెట్టిన అవిశ్వాసానికి 12 మంది ఎంపీటీసీలకు 8 మంది మెజార్టీ ఒకటి బై మూడు వంతు అవిశ్వాసం పెట్టడానికి హాజరై మెజారిటీ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు. అనంతరం తుమ్మలచెరువు ఎంపీటీసీ తాటి పూజిత కంచుకట్ల వీరభద్రంపై పెట్టిన అవిశ్వాసానికి మద్దతుగా ఆమె చివరలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో స్వర్ణ, ఎంపీడీవో వరప్రసాద్, యు డి సి పద్మావతి, సూపరిడెంట్ ఈశ్వర్ ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.




## విద్యతోపాటు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలి

- క్రీడా, సాంస్కృతిక రంగాలవైపు విద్యార్థులను పోత్సహించాలి
- సృజనాత్మకతను వెలికితీసేందుకు బాలోత్సవ్ కార్యక్రమాలు దోహదం
- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
- రాష్ట్ర స్థాయి ఆరో బాలోత్సవ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే





కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్) – విద్యుతోపాటు ఉన్నత వ్యక్తిత్వ వికాసం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం సింగరేణి సీఈఆర్ క్లబ్‌లో మూడు రోజులపాటు జరగనున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి బాలోత్సవ్‌ను సోమవారం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో కూనంనేని మాట్లాడుతూ వెనుకటి రోజుల్లో గురుకులాల్లో మంచి విద్యాభోదన జరిగేదని, నేటి రోజుల్లో విద్య ఆధునిక పోకడలతో అస్తవ్యస్తంగా తయారైందన్నారు. పాశ్యాత్య పోకడలతో భారత సంస్కృతికి చేటు కలుగుతోందన్నారు. విద్యార్థులు మానసికంగా బలోపేతం అయ్యే వ్యక్తిత్వాన్ని పెంపొందించే విద్య నేడు అవసరమన్నారు. కేవలం విద్యకే ప్రాధాన్యత ఇవ్వకుండా క్రీడా, సాంస్కృతిక రంగాలవైపు విద్యార్యులన్ను పోత్సహిందాల్సిన భాద్యత విద్యాసంస్థలపై విద్యార్యల చేసుకొవాలని, ఉత్తమ ప్రతిభకనబర్చి ప్రతీ యేటా రాష్ట్ర స్థాయి బాలోత్సవ్ పోటీలను నిర్వహిస్తూ విద్యార్థులను పోత్సహిస్తున్న మద్దెల శివకుమార్‌తోపాటు కమిటి సభ్యులు అభినందనీయులని, వారు చేస్తున్న కృషికి అన్ని విధాలా సహకరిస్తానని కూనంనేని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె.సాబీర్ పాషా, బాలోత్సవన్ నిర్వహకులు మద్దెల శివకుమార్, జడ్పీ చైర్మన్ చంద్రశేఖర్ రావు, దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులలోఅవకతవకలు

**– ప్రజావాణిలో కలెక్టర్ కి వినత పత్రం అందజేసిన అఖిలపక్ష నాయకులు.**



అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్)– మండల పరిధిలో మల్లెల మడుగు గ్రామపంచాయతీలో అభివృద్ధిలో భాగంగా సిసి రోడ్లు, గ్రావెల్ రోడ్లు నిర్మాణంలో నాసిరకం నాణ్యత లోపాలుతో గత ప్రభుత్వంలో నిర్మాణం చేపట్టారని, అట్టి పనులపై విచారణ చేపట్టి తదుపరి బిల్లుల చెల్లించాలని మల్లెలమడుగు గ్రామానికి చెందిన అఖిలపక్ష నాయకులు సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కలిసి వినత పత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో కమటం సురేష్, రాగం మల్లయ్య, దేవరపు శ్రీను, దీపంగి వెంకటరమణ, బారాజు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో బిజెపి ప్రభుత్వం తేవడమే ప్రధాన లక్ష్యం

-నిర్మల్ నియోజకవర్గ ఎమ్మెల్యేమహేశ్వరరెడ్డి..





దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) – తెలంగాణ రాష్ట్రంలో కమలాన్ని వికసింపజేసి బిజెపి ప్రభుత్వం తేవడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని నిర్మల్ నియోజకవర్గ ఎమ్మెల్యే మహేశ్వరరెడ్డి అన్నారు. రామ జన్మభూమి అయోధ్యలో రామ మందిరాన్ని నిర్మాణం చేసిన దిశలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు బీర్ ఏక్ బార్ నరేంద్ర మోడీ అనే నినాదంతో ఏర్పాటుచేసిన విజయ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని సోమవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, నిర్మల్ నియోజకవర్గ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అమలయ్యే సుమారు 50 శాతం పథకాలు కేంద్ర ప్రభుత్వం చే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అందించేవే అని అన్నారు. మేమే చేస్తున్నాం అంటూ చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉచిత బస్సు పథకానికి రూ11 వేల కోట్లు నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇచ్చింది నిజం కాదా అని ప్రశ్నించారు.



ఈ దిశలోనే ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెంటనే 6 గ్యారంటీ పథకాలు అమలు చేస్తామని మోసపూరితమైన వాగ్దానాలు చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేసి మూడు నెలలు గడుస్తున్నా ఒక్క పథకం తప్ప వేరే పథకాలు అమలకు నోచుకోవటం లేదని దుయ్యపట్టారు. రైతులకు రూ 2 లక్షలు రుణమాఫీ చేస్తానన్న ప్రభుత్వం ఇంతవరకు దాని ఊసే లేదన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం తెలంగాణలో ఎన్నో అద్భుతమైన పథకాలను అమలు చేసిందని అమలు చేసిన పథకాలను చెప్పుకునే ధైర్యం కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదన్నారు. అయోధ్యలో రామాలయాన్ని నిర్మాణం చేపట్టాలని రామ భక్తుల ఆకాంక్షను తీర్చి రామాలయాన్ని నిర్మాణం చేసిన ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోడీది అని అన్నారు. రాబోవు కాలంలో తెలంగాణ రాష్ట్రంలో కాషాయ జెండా ఎగరడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ సీనియర్ నాయకులు గుజ్జల ప్రేమేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు రంగా కిరణ్, ఉమ్మడి ఖమ్మం బిజెపి ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోధ రావు, జిల్లా నాయకులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మడివి రవి, అశ్వరావుపేట నియోజకవర్గ ప్రవారి గాదే రాంబాబు, అశ్వరావుపేట నియోజకవర్గ కన్వీనర్ గొట్టిపుళ్ల శ్రీనివాసరావు, ఐదు మండలాల అధ్యక్షులు,పాల్గొన్నారు.

# ఓపెన్ స్కూల్ విద్యతో బంగారు భవిష్యత్తు- జిల్లా విద్యాశాఖాధికారి

-మ్యాథమెటిక్స్ ఒలంపియాడ్ లో ర్యాంకు సాధించిన విద్యార్థిని

- అభినందించిన డిఇఓ



పాల్వంచ,సూర్య (మేజర్‌న్యూస్) : పట్టణపరిధిలోని మార్కెట్ ఏరియాలో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న స్టార్ చిల్డ్రన్ ఓపెన్ స్కూల్ స్టడీ సెంటర్ ను జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. వెంకటేశ్వర చారి, ఉమ్మడి జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ మద్దినేని పాపారావు సోమవారం సందర్శించారు. స్టడీ సెంటర్ కు చెందిన పలు రికార్డులను పరిశీలించారు.అనంతరం పిసిపీ క్లాసులు నిర్వహణను గురించి ఏఐ కోఆర్డినేటర్‌ను అడిగి తెలుసుకున్నారు. రెగ్యులర్ విద్యను అభ్యసించుటకు అవకాశం లేని వారు ఓపెన్ స్కూల్ ద్వారా విద్యను అభ్యసించి బంగారు భవిష్యత్ పొందవచ్చునని జీవితంలో స్థిర పడవచ్చని తెలియజేసారు. ఓపెన్ విద్యను అభ్యసించిన వారికి, రెగ్యులర్ విధానములో విద్యను అభ్యసించిన వారితో సమానంగా ఉపాధి అవకాశాలు ఉంటాయని, ఉన్నత విద్యను కూడా అభ్యసించ వచ్చని డిఈఓ పేర్కొన్నారు. మార్చి 31వ తేదీ వరకు సెలవు దినములలో పిసిపి క్లాసులు నిర్వహించ బడతాయని అభ్యాసకులు ఈ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని, ప్రణాళికబద్ధంగా చదివి పరీక్షలలో ఉత్తమఫలితాలు సాధించాలని ఉమ్మడి జిల్లా ఓపెన్ స్కూల్ సమన్వయకర్త అభ్యాసకులను కోరారు.అనంతరం శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మ్యాథమెటిక్స్ ఒలంపియాడ్ లో జిల్లా రెండవ ర్యాంక్ సాధించిన న స్టార్ చిల్డ్రన్ స్కూల్ విద్యార్థిని గుమ్మళ్ళ జయలేఖ ను అభినందించారు. ఈకార్యక్రమంలో స్టడీ సెంటర్ ఏఐ కోఆర్డినేటర్ జి భాస్కరరావు, అసిస్టెంట్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి, పి. పుష్పలత, రమాదేవి, స్వరూప, మహేశ్వరి, మౌనిక, ప్రశాంతి పాల్గొన్నారు.

# ఇల్లందు పట్టణంలో ట్రాఫిక్ సమస్యతో బెంబేలెత్తిపోతున్న వాహనదారులు

**- రోడ్లపై ఇష్టానుసారంగా వాహనాలు నిలుపుదల**

**- మార్కెట్లలో ఫుట్ పాత్ లను ఆక్రమించి యదేచ్చగా వ్యాపారాలు**

**- చోద్యం చూస్తున్న మున్సిపల్ అధికారులు**

**- ట్రాఫిక్ సమస్యను నియంత్రించలేకపోతున్న పోలీసులు**





ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్) – ఇల్లందు పట్టణంలోని మెయిన్ రోడ్, ఆమ్ బజార్ కు చెందిన వ్యాపారస్తులు ఫుట్ పాత్ లను ఆక్రమించి తమ వ్యాపారాలను సజావుగా జరుపుకుంటుడటంతో తీవ్రమైన ట్రాఫిక్ సమస్య ఎదురవుతున్నది. కరెంట్ ఆఫీస్ నుండి మహబూబాబాద్ రోడ్డు డిఎస్పీ ఆఫీస్ వరకు రోడ్డుకు ఇరువైపులా ఫుట్ పాత్ లను ఆక్రమించడంతో వాహనదారులు తమ వాహనాలను రోడ్లపైనే నిలపవలసి వస్తున్నది. ఇదే క్రమంలో రోడ్డు ప్రమాదాలు కూడా అనేకం జరుగుతున్నాయి. అధికారులతో వ్యాపారులు లోపాయికార ఒప్పందాన్ని కుదుర్చుకోవడంతో వారిని ఏమీ అనలేక పోతున్నట్లు సమాచారం. కూరగాయల మార్కెట్ వద్ద వ్యాపారులు రోడ్డుకు దగ్గరలోనే వ్యాపారాలు చేస్తుండటంతో వాహనాలు రోడ్ల పైన పెట్టవలసి వస్తున్నది. రోడ్డు నిబంధనలను అధిగమించారన్న ఆరోపణలపై పోలీసులు కూడా అనేకసార్లు చాలానలు విధించారు. మున్సిపల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన మార్కెట్ పూర్తి అయినప్పటికీ ప్రారంభోత్సవానికి నోచుకోకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు గురవుతున్నారు. గత మున్సిపల్ చైర్మన్ మడత రమ వెంకట్ గౌడ్ నేతృత్వంలో ప్రత్యేక నిధులను రప్పించి పనులు ప్రారంభించారు. అనంతరం వచ్చిన దమ్మలపాటి వెంకటేశ్వరరావు చైర్మన్ గా తన పదవి కాలాన్ని పూర్తి చేసుకో బో తున్నప్పటికీ మార్కెట్ మాత్రం ఇంతవరకు ప్రారంభోత్సవానికి నోచుకోలేదు. గత పాలకులు వారి హయాంలో నిధులను రప్పించి పునాది,లెంటల్ లెవల్లో పనులు పూర్తిచేయగా చైర్మన్గా ఎన్నికైన దమ్మాలపాటి దీక్ష పట్టుదలతో దాదాపు పనులు పూర్తి అయ్యాయి. ఈ విషయంలో సదరు కాంట్రాక్టర్, అధికారుల పై అనేకసార్లు దమ్మలపాటి ఒత్తిడి తెచ్చిన విషయం కూడా అందరికీ తెలుసు.

**-అధికారులు పెనాల్టీలు విధించినా మారని పరిస్థితి**

పట్టణంలోని దుకాణదారుల ఆక్రమిత స్థలాలపై మున్సిపల్ అధికారులు కొరడా జులిపించి పెనాల్టీలు విధించిన ప్పటికి ఇంకా కొందరు వ్యాపారస్తులలో మార్పు రావడం లేదు. వినియోగదారులను ఆకర్షించేందుకు ఫుట్ పాత్ లను ఆక్రమిస్తూ వ్యాపారాలను సజావుగా చేసుకుంటున్నారు. అదేవిధంగా మెయిన్ రోడ్డు లోని జగదంబ సెంటర్, కొత్త బస్టాండ్, పాత బస్టాండ్, కూరగాయల మార్కెట్, గోవింద్ సెంటర్ గవర్నమెంట్ హాస్పిటల్ కు ఇరువైపులా ఉన్న ఫుట్ పాత్ లను ఆక్రమించి సజావుగా వ్యాపారాలు చేసు కుంటున్నారు. ముఖ్యంగా జగదాంబ సెంటర్ లోని మోతిలాల్ ఆసుపత్రి ఎదురుగా గల వెల్డింగ్ షాప్ యజమాని రోడ్డు కు ఆనుకొని వెల్డింగ్ పనులు నిర్వహిస్తుండటంతో వెళ్లే వాహన దారులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. అదేవిధంగా కొత్త బస్టాండ్ ఎదురుగా గల పళ్ళ దుకాణాల దారులు ఒకరిని మించి ఒకరు ముందుకు వస్తుండటంతో వాహనాలు ముందుకు సాగలేని పరిస్థితి ఏర్పడింది. కొత్త బస్టాండ్ ముందు పండ్ల వ్యాపారుల సముదాయాలను వెనక్కి జరపాలని ప్రజలు కోరుతున్నారు. అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రి సత్యం హోటల్ ప్రక్కన గల పళ్ళ దుకాణాలు కూడా ఒకరిని మించి ఒకరు రోడ్డుమీదికి వస్తుండడంతో ఆసుపత్రికి వెళ్లే అంబులెన్స్ లకు తీవ్ర ఇబ్బంది గురవుతున్నది. కాబట్టి పట్టణంలో ఆక్రమిత స్థలాలను మున్సిపల్ పోలీస్ అధికారులు తొలగించి ట్రాఫిక్ సమస్య లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.



# బిజెపికి అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తాం..

-ఉమ్మడి ఖమ్మం బిజెపి ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద రావు..

దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )– అయోధ్యలో రామ మందిరాన్ని నిర్మాణం చేసి భారత్ ప్రజల మన్ననలు పొందిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు విజయ సంకల్ప యాత్ర బీర్ ఏక్ బార్ నరేంద్ర మోడీ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గస్థాయి కార్యక్రమానికి విచ్చేసిన ఉమ్మడి ఖమ్మం బిజెపి ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద రావు కు నియోజకవర్గ ప్రజలు ఘన స్వాగతం పలికారు. నియోజకవర్గ వాసుడైన తాండ్ర వినోద రావుకు ఆడపడుచులు అడుగడుగునా జేజేలు పలికారు. ఈ సందర్భంగా ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ఖమ్మం జిల్లా ప్రజలు నేటి వరకు ఎన్నో పార్టీల అభ్యర్థులను గెలిపించి పార్లమెంటుకు పంపారన్నారు. ఈ క్రమంలోనే నాటి తెలుగుదేశం కమ్యూనిస్టులను, కాంగ్రెసు పార్టీల అభ్యర్థులకు అవకాశం కల్పించారని రాబోవు పార్లమెంటు ఎన్నికలలో భారతీయ జనతా పార్టీకి నరేంద్ర మోడీ నాయకత్వంలో బిర్ ఏక్ బార్ నరేంద్ర మోడీ ప్రభుత్వా ఏర్పాటుకు అవకాశం ఇచ్చి బిజెపి అభ్యర్థిని గెలిపించాలని ఆయన అన్నారు. ఈ దిశలోనే ఒక్కసారి అవకాశం కల్పించి అభ్యర్థిని గెలిపించితే ఇంతవరకు ఎవరు చేయని అభివృద్ధిని చేసి చూపిస్తామన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వము నుండి నేరుగా నిధులను తీసుకొచ్చి ఖమ్మం ఉమ్మడి జిల్లా అభివృద్ధికి బాటలు వేస్తామని ఆయన తెలిపారు. ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేసే దిశలో కేంద్ర ప్రభుత్వం ముందుంటుందన్నారు. కేంద్రంలో మరలా బిజెపి జెండా ఎగరడం ఖాయమన్నారు.



# ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు చర్యలు

**- ఇసుక లభ్యత, నిల్వలపై సంయుక్త తణిఖీలు చేయాలి**
**-జిల్లా కలెక్టర్ ప్రియాంక అల**





**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)–** జిల్లాలో అక్రమ ఇసుక రవాణాను పూర్తిగా అరికట్టి ప్రభుత్వ ఆదాయాన్ని పెంచేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ భవన సముదాయ సమావేశ మందిరంలో జరిగిన డిస్ట్రిక్ లెవల్ స్యాండ్ కమిటీ సమావేశంలో ఇసుక అక్రమ రవాణా నియంత్రణ చర్యలు, ప్రభుత్వ ఆదాయాన్ని పెంచే దిశగా చేపట్టవలసిన చర్యలపై మైన్స్, ఆర్అండ్‌బి, ఇరిగేషన్, టిఎస్‌యండిసి, మున్సిపల్, పంచాయితీరాజ్ ఇంజనీరింగ్, రెవెన్యూ, అధికారులతో సమీక్షించి పలు ఆదేశాలు చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గోదావరి, కిన్నెరసాని నదులకు సంబంధించి మండలాల్లో నిర్వహిచబడుచున్న జిల్లాలో గల ఇసుక రీచ్‌లలో ఇసుక లభ్యత, నిల్వలపై సంయుక్త తణిఖీలు చేసి శుక్రవారం నాటికి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. పాత రీచ్‌లతో పాటు ఇసుక లభ్యతను బట్టి కొత్త రీచ్‌లో ఏర్పాటుకు తగిన ప్రదేశాలను గుర్తించాలని ఆమె తెలిపారు. ఇసుక రీచ్‌ల ద్వారా జిల్లాలో ఇసుక రవాణాకు ఇసుక ర్యాంపుల నుండి నియమ నిబంధనలకు అనుగుణంగా ఇసుకను విక్రయించాలన్నారు. జిపిఎస్ ట్రాకింగ్ సిస్టం, ఇసుక రీచ్ లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని వాటిని అధికారులు ప్రతిరోజు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఇసుక రిచ్ కు చేరుకోవడానికి ఒకే రహదారి ఉండేలా, క్రంచ్ ఏర్పాటు చేయాలన్నారు. రసీదు, దానిపైన స్టాంపు ఉన్న వాహనాలు మాత్రమే రీచ్ లోకి అనుమతించేలాగా చర్యలు చేపట్టాలన్నారు. ఎట్టి పరిస్థితులలో ఇసుక అక్రమ రవాణా జరుగరాదని, ఆ దిశగా పోలీసు, మైనింగ్, రెవెన్యూ అధికారులు సమన్వయంతో చెక్ పోస్ట్ వద్ద పటిష్టమైన నిఘా పెడుతూ రాత్రి వేళల్లో ఇసుక అక్రమ రవాణా పూర్తిగా కట్టడి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇసుక అక్రమ రవాణా చేసే వాహనాలకు జరిమానా విధించాలలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ రవీంద్రనాథ్, డీఎస్పీ రెహమాన్, కలెక్టరేట్ పరిపాలనాధికారి గన్య, ఇరిగేషన్ ఈ ఈ అర్జున్ రావు, ఏడి మైన్స్ అధికారి జై సింగ్, భూమి కొలతల శాఖ అధికారి కుసుమకుమారి, డిప్యూటీ పంచాయతీ అధికారి భద్రాచలం, గ్రౌండ్ వాటర్ ఎడి బాలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)–మండలపరిధిలోని మొండికుంట గ్రామానికి చెందిన సున్నం లలిత గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నది. ఈ విషయం తెలుసుకొన్నా కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి కుటుంబ సభ్యులకు 50 కేజీలు బియ్యం, రూ 2000 వేల ఆర్థిక సహాయం అందజేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కమటం నరేష్, పర్వత నరేష్, పడిదం శ్రీను, సుతారపు రంగయ్య, కొమరం శ్రీను, పగడాల సైదిరెడ్డి, రణబోతుల రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోడు భూముల పరిష్కారం కోసం కలెక్టర్ ను కలిసిన ఎమ్మెల్యే జారే.



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) – నియోజకవర్గంలో ఉన్న పోడు భూముల సమస్యలు పరిష్కారం కోసం అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ జిల్లా కలెక్టర్ ప్రియాంక అలాను సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పథకాలు, పోడుభూముల సమస్యల గురించి జిల్లా కలెక్టర్ తో చర్చించినట్లు సమాచారం.

## బహిరంగ సభను జయప్రదం చేయండి



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –మూడు విప్లవ పార్టీల ఐక్యత మహా బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపందా మండల కార్యదర్శి ధర్మపురి వీర బ్రహ్మాచారి, ఐఎఫ్టియు జిల్లా నాయకులు జరుపుల సుందర్ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో జరిగిన కార్యకర్త సమావేశంలో మాట్లాడారు. మార్చి 3న ఖమ్మంలో జరుగు భారీ ప్రదర్శన, బహిరంగ సభకు ప్రజల్ని అధిక సంఖ్యలో కదలించాలని అన్నారు.కేంద్ర, రాష్ట్ర పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంకుశ విధానాలపై ఎన్నో పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపందా మండల నాయకులు ఏనుటి నాగయ్య, పాల్య సీతారాములు, ఆటో మోటార్ వర్కర్స్ యూనియన్, ఐఎఫ్టియు మండల అధ్యక్షులు లాకావత్ నరేష్, బానోతు కృష్ణంరాజు, పోలె బోయిన ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## టేకులపల్లి తహసీల్దార్గా దొడ్డి పుల్లయ్య



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– టేకులపల్లి తహశీల్దార్ గా దొడ్డి పుల్లయ్య నియామకం అయ్యారు. సోమవారం బాధ్యతలు స్వీకరించారు. కొత్తగూడెం నుంచి టేకులపల్లికి బదిలీ పై వచ్చారు. 14 రోజుల క్రితమే నాగ భవాని తహసీల్దారుగా బాధ్యతలు తీసుకోగా ఇంతలోనే మళ్ళీ బదిలీ అయ్యారు. మూడు నెలల కాలంలోనే టేకులపల్లి తహసీల్దార్లు ముగ్గురు మారారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఇల్లందు తహసీల్దార్ కృష్ణవేణి రాగా, పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఆమెను బదిలీ చేసి నాగ భవాని నియమించారు. 14 రోజుల వ్యవధిలోనే మళ్ళీ ఆమె బదిలీ ఐ దొడ్డి పుల్లయ్య నియామకం అవ్వగా అయన వెంటనే విధుల్లో చేరారు.

## పాముకాటుకు గురై మూడు దుక్కిటెద్దులు మృతి



ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – పాము కాటు గురై రెండు రోజుల వ్యవధిలోనే మూడు దుక్కిటేద్దులు మృతి చెందిన ఘటన మండల కేంద్రంలో జరిగింది. ఆళ్లపల్లి మండలం ఎస్సీ కాలనీకి చెందిన కరకపల్లి నాగేశ్వరరావు అనే రైతుకు చెందిన మూడు దుక్కితెద్దులను తన సొంత చెలక వద్ద పాకలో నే కట్టేసె వాడు. శుక్రవారం తెల్లవారుజామున ఒక గిత్త మృతిచెందగా రెండు రోజుల వ్యవధిలోనే సోమవారం తెల్లవారుజామున రెండు దుక్కిటేద్దులు పాముకాటుకు గురై మృతి చెందాయి. మృతి చెందిన ఎద్దులేనిదే వ్యవసాయం లేదు అలాంటిది ఒక్కసారే ఒకే కుటుంబానికి చెందిన మూడు ఎద్దులు మృత్యువాత పడటంతో రైతు నాగేష్ కుటుంబం కన్నీరు మున్నీరు విలపించారు. మృతి చెందిన పశువులకు రెవిన్యూ శాఖ ఆర్ఐ రామయ్యా పశు సంచాలకులు రోల్లకంటి రమేష్ బాబు,పంచనామా నిర్వహించారు. మృతిచెందిన పశువుల ధర రూ 1లక్ష 50 వేలు ఉంటుందని వారు తెలిపారు. నష్టబొయిన రైతు నాగేష్ ను వ్యవసాయ సంఘం నాయకులు కుంట వీరభద్రం,ఎస్ కే బాబు తో పాటు పలువురు పరామర్శించి నాగేష్ నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేసారు.



## భద్రాచలం సమీపంలో చెట్టుకు కారు ఢీకొని వ్యక్తి మృతి





టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– ఆంధ్ర – తెలంగాణ సరిహద్దులోని భద్రాచలం సమీపంలో ఆదివారం రాత్రి కారు చెట్టును ఢీకొన్న సంఘటనలో టేకులపల్లి నివాసి మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి.. టేకులపల్లి బోడు రోడ్ లోని పోస్ట్ ఆఫీస్ సమీపంలో నివాసం ఉండే జాటోత్ వెంకన్న (హక్కు) పెద్ద కుమారుడు జాటోత్ శ్రీనివాస్ (22) మృతి చెందాడు. డ్రైవర్ భూక్యా రాము అనే వ్యక్తితో కారులో వెళ్తుండగా చర్ల రోడ్డులో చెట్టును ఢీకొనడంతో శ్రీనివాస్ అక్కడికక్కడే మృతి చెందగా, డ్రైవర్ రాముకు కాలు విరిగి తీవ్ర గాయాలయ్యాయి. మృతునికి భార్య లత, మూడు నెలల పాప ఉంది. సంఘటన విషయం తెలియగానే కుటుంబ సభ్యులు భద్రాచలం చేరుకొని, శవ పరీక్ష అనంతరం ఇంటికి తీసుకొచ్చి దహన సంస్కారాలు చేశారు.

# టాలెంట్ టెస్ట్ లతో విద్యార్థులు మరింత రాటుదేలుతారు

**-ఎస్ఎఫ్ఐ జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ ప్రారంభోత్సవం**

**- ముఖ్య అతిథులుగా ఎంవిఎస్ చౌదరి, జి.జగదీష్**

**-భగత్ సింగ్ జీవిత చరిత్ర పుస్తకం అందజేసిన ఎస్ఎఫ్ఐ నాయకత్వం....**






లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)- భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ), భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఫిబ్రవరి 19, 20 తేదీల్లో మండల స్థాయిలో టాలెంట్ టెస్ట్ నిర్వహించింది. మండలాల్లో టాపర్స్ గా నిలిచిన విద్యార్థులకు స్థానిక లక్ష్మీదేవిపల్లి శ్రీ నలంద జూనియర్ కళాశాలలో సోమవారం జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా 87 పాఠశాలల నుండి సుమారు 100 మంది విద్యార్థులు హాజరయ్యారు. జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బయ్యా అభిమన్యు అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి వివేకవర్ధిని విద్యాసంస్థల అధినేత ఎంవిఎస్ చౌదరి, త్రివేణి విద్యాసంస్థల అధినేత జి.జగదీష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భమగా వారు మాట్లాడుతూ గతంలో అనేక మంది టాలెంట్ టెస్ట్ లు నిర్వహించేవారనీ ఆ ఆనవాయితీ ఇప్పుడు కనుమరుగైందనీ, ఎస్ఎఫ్ఐ మాత్రమే ఇప్పుడు టాలెంట్ టెస్ట్ లు నిర్వహిస్తుందన్నారు. పబ్లిక్ పరీక్షలకు సిద్ధం అయ్యేందుకు టాలెంట్ టెస్ట్ లు బాగా ఉపయోగపడతాయనీ, పరీక్షలకు ముందు ఈ టెస్ట్ లు విద్యార్థులను మానసికంగా దృఢంగా తయారుచేస్తాయనీ, విద్యార్థులు మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలు ఎదుర్కొనేందుకు పుస్తకాలు బాగా చదవాల్సి ఉంటుందనీ, ఈ క్రమంలో అపార జ్ఞానాన్ని పొందుతారన్నారు.హాజరైన అతిధులు జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ ప్రారంభించి, ప్రశ్నాపత్రాన్ని హాజరైన విద్యార్థులకు అందజేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు ప్రతీ విద్యార్థికీ భగత్ సింగ్ వీలునామా పుస్తకం బహుకరించారు, ఆయన స్ఫూర్తితో జీవితంలో రాణించాలని పిలుపునిచ్చారు. త్వరలోనే పేపర్ మూల్యాంకనం పూర్తయ్యాక అభినందన సభ ఏర్పాటు చేసి విద్యార్థులకు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా హాజరైన విద్యార్థులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ భూపేందర్, జిల్లా సహాయ కార్యదర్శులు మందా నాగకృష్ణ, జె భవ్య, జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ రామ్ చరణ్,జె భవ్య, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రణాళికా బద్దంగా చదివితే విజయం మీదే...



కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్న్యూస్)-పట్టణపరిధిలోని మేదర బస్తీలోని గోవర్నమెంట్ హై స్కూల్ లో (జీహెచ్ఎస్) విద్యార్థులకు వార్షిక పరీక్షల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు ఈజీఆర్ వెస్లీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వెస్లీ మాట్లాడుతూ ప్రణాళికా బద్దంగా చదివితే విజయం మీదే అని విద్యార్థులకు దిశ నిర్దేశం చేశారు. ఈకార్యక్రమంలో కొత్తగూడెం పట్టణ శాఖ అధ్యక్షులు ఎల్.రాములు, ఐ.ఎం.భాస్కర్, బి.నాగేశ్వర్రావు లు విద్యార్థిని,విద్యార్థులకు పరీక్షలకు అవసరం అయిన మెటీరియల్స్ ఉచితంగా వితరణ చేశారు.ఈ కార్ర్యమానికి అధ్యక్షత వహించిన ప్రధానోపాధ్యాయులు బి.వి.ఎల్. కుమార్ దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పి.వెంకటేశ్వర రావు, సిహెచ్.స్వామినాథన్, వి.జైన్, బి.వెంకటేశ్వర రావు,పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జూనియర్ అవుట్ సోర్సింగ్ పంచాయితీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలి





**– మంత్రులు, ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేత**

టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)- జూనియర్ ఔట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్యకు వినతి పత్రాన్ని అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలో వ్యయ ప్రయాసాలకు తట్టుకొని నూతనంగా ఉద్యోగాలు సాధించిన జూనియర్ అవుట్ సోర్సింగ్ పంచాయితీ కార్యదర్శులు విధి నిర్వహణలో, ఉద్యోగ భద్రతా విషయంలో అనేక సవాళ్ళను ఎదుర్కోఅంటున్నారని తెలిపారు.తమ తోటి ఉద్యోగులను కోల్పోవడం జరుగుతుందని వివరించారు. ఈ సమస్యలను పరిష్కరించాలని, తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ పంచాయితీ కార్యదర్శలను (ఓపిఎస్) క్రమబద్దీకరించి పేస్కేలు వర్తింపచేయాలని కోరారు.జూనియర్ పంచాయితీ కార్యదర్శులుగా విధులు నిర్వహించి రెగ్యులర్ అయిన వారందరికి మానిటరి బెనిఫిట్స్ ఉద్యోగంలో చేరిన తేది: 12/04/2019 నుండి సర్వీసు కాలం వర్తించే విధంగా సంబంధిత ఉత్తర్వులు జారీ చేయాలన్నారు. జూనియర్ పంచాయితీ కార్యదర్శుల నాలుగున్నర సంవత్సరాల సర్వీస్ కాలం లో ఎటువంటి ఇంక్రిమెంట్లు, పేస్కేలు లేకుండా పని చేసినందుకు తమ న్యాయబద్ధమైన 4 సంవత్సరాల కాలానికి 4 నోషనల్ ఇంక్రిమెంట్లు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టలన్నారు. జూనియర్ పంచాయితీ కార్యదర్శుల సమ్మె కారణంగా దూర ప్రాంతాలకు బదిలీ చేయబడిన పంచాయితీ కార్యదర్శులకు సుమారు నాలుగున్నర సంవత్సారాలు గా ఒకే గ్రామ పంచాయితీ లో పని చేస్తున్న పంచాయితీ కార్యదర్శులు అందరికీ వేరే జిల్లాలో కౌన్సెలింగ్ పద్ధతి ద్వారా ట్రాన్స్ఫర్స్ ఇప్పించాలన్నారు. డిగ్రీ అర్హతతో ఉద్యోగంలో చేరిన పంచాయితీ కార్యదర్శులకు సీనియర్ అసిస్టెంట్ పిస్కేలు వర్తింప చేయలన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు విధినిర్వహణలో చనిపోయిన జూనియర్అవుట్ సోర్సింగ్ పంచాయితీ కార్యదర్శుల కుటుంబాలకు తగిన భద్రత కల్పించగలరు. స్పోర్ట్స్ కోట ద్వారా రిక్రూట్ అయిన పంచాయితీ కార్యదర్పులకు మరల పోస్టింగ్ ఇప్పించాలని, పంచయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి డిపార్ట్మెంట్ నుంచి చేస్తున్న ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రభుత్వ సెలువు దినాల్లో మినహాయింపు ఇవ్వాలని కోరారు. టేకులపల్లి పంచాయతీ కార్యదర్శులు మండల కమిటీ ద్వారా తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పంచాయతీ కార్యదర్శుల సమస్యల గురించి వివరిస్తూ ఇట్టి సమస్యలను పరిష్కరించవలసిందిగా రిప్రెసెంటేషన్ ఇచ్చారు. డిప్యూటీ ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారన్నారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి మండల పంచాయతీ కార్యదర్శులు అధ్యక్షుడు బంగారు సందీప్, పంచాయతీ కార్యదర్శులు వసంతరావు, సంజీవ్, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే ఓవర్ బ్రిడ్జి ప్రారంభం..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – మండల పరిధిలోని పెద్దిరెడ్డిగూడెం పంచాయతీ శాంతినగర్ గ్రామ శివారులోని విజయవాడ, జగదల్పూర్ జాతీయ రహదారిపై రూ 93 కోట్ల వ్యయంతో నిర్మించిన రైల్వే ఓవర్ బ్రిడ్జిని సోమవారం భద్రాచలం రోడ్డు రైల్వే స్టేషన్ నోడల్ అధికారి రజనీష్ కుమార్తో కలిసి స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వల సహాయ సహకారాలతో రైల్వే బ్రిడ్జిని ఏర్పాటు చేశారన్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణం వలన ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు కలగవని, సుఖంగా ప్రయాణించుకోవచ్చని తెలిపారు. త్వరలో కేంద్ర ప్రభుత్వ సహాయ సహకారాలతో కొత్తగూడెం నుండి కొవ్వూరు రైల్వే లైన్ కు ఏర్పాటు చేస్తున్నారని, ఈ రైల్వే లైన్ గుండా ప్రయాణికులు చేరవేసే రైళ్లు తిరుగుతాయన్నారు. మండల సమీపంలోని పార్థసారధిపురం, చంద్రుగొండ గ్రామాల వద్ద రైల్వే స్టేషన్ ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. అదేవిధంగా అమృత్ భారత స్టేషన్ పథకంలో భాగంగా దేశవ్యాప్తంగా సోమవారం ప్రధానమంత్రి ఆన్లైన్ ద్వారా 554 రైల్వే స్టేషన్లను పునరాభివృద్ధి, 1500 రైల్వే బ్రిడ్జిలు ప్రారంభించి జాతి అంకితం చేశారని పేర్కొన్నారు. రైల్వే స్టేషన్ పునరాభివృద్ధిలో భాగంగా కొత్తగూడెంలో ఉన్న భద్రాచలం రోడ్ స్టేషన్ను అతి సుందరంగా నవీకరణ చేస్తున్నట్లు తెలిపారు. కొత్తగూడెం, సత్తుపల్లి రైల్వేలైన్ ఏర్పాటుకు సమీప గ్రామాల రైతులు, గ్రామ పెద్దలు, రాజకీయ నాయకుల సహాయ సహకారాలతోనే పూర్తి చేశామని వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు, మండల స్థాయి అధికారులు, రైల్వే లైన్ సాధకులు , పలువురు నాయకులు గ్రామ పెద్దలు, గ్రామస్తుల్ను, తదితరులు పాల్గొన్నారు.

# వలస ఆదివాసి గ్రామాన్ని సందర్శించి సమస్యలు తెలుసుకున్న ఎంపీఓ



పినపాక, సూర్య (మేజర్ న్యూస్)– మండలపరిధిలోని ఉప్పాక గ్రామపంచాయతీ పరిధిలో గల వలస ఆదివాసి గ్రామం ఎర్రగుంటలో ఎంపీఓ వెంకటేశ్వరరావు సోమవారం పర్యటించారు. వలస ఆదివాసీలను అడిగి అక్కడ సమస్యలు తెలుసుకున్నారు. ఆ గ్రామంలో ఆదివాసీలు ఆయనకు తాగునీటి సమస్యను, గ్రామంలో గల పాఠశాలలో గల సమస్యను గ్రామస్తులు తెలియజేశారు. గ్రామంలో ఉన్న రెండు బోర్వెల్ లు పూర్తిగా నీరు రావడంలేదని తెలియజేశారు. ఆ ప్రదేశాన్ని సందర్శించిన ఎంపీఓ ఫ్లషింగ్ చేస్తే నీరు వచ్చే అవకాశం ఉందన్నారు. అలాగే ఓపెన్ బోర్ ఉంటే దానిని పరిశీలించారు. రెండు రోజుల్లో తాగునీటి సమస్యను పరిష్కరిస్తానని ఆయన వారికి తెలియజేశారు. అనంతరం అక్కడ గ్రామంలో నిర్వహిస్తున్న పాఠశాలను సందర్శించి విద్యార్థులకు బిస్కెట్ ప్యాకెట్లను అందజేశారు. గ్రామంలో అంగన్వాడి పాఠశాల అందుబాటులో లేకపోవడంతో ఉప్పాక గ్రామం వచ్చి పోవడం ఇబ్బందిగా ఉందని ఆయనకు గిరిజనులు తెలియజేశారు. సంబంధిత అంగన్వాడీ సిబ్బందితో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని, తన పరిధిలో ఉన్న ప్రతి సమస్యను వీలైనంత త్వరలో పరిష్కరిస్తానని తెలియజేశారు. గ్రామంలో ఇతర సమస్యలు ఏమున్నా తన దృష్టికి తీసుకు వస్తే తన పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరిస్తారని వారికి తెలిపారు. ప్రతిరోజు గ్రామంలో బ్లీచింగ్ పనులు సైతం చేయాలని సమ్మె సెక్రెటరీలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీలు అశోక్, కృష్ణమూర్తి, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఐను మర్యాపూర్వకంగా కలిసిన బీజేపీ నాయకులు

టేకులపల్లి సూర్య ( మేజర్ న్యూస్)– ఇటీవల బదిలీపై టేకులపల్లి పోలీస్ స్టేషన్లో నూతనంగా వచ్చిన ఎస్ ఐ సైదా రాహూఫ్ ను బిజెపి మండల నాయకులు మర్యాపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. బీజేపీ మండల మండల అధ్యక్షుడు దారవత్ బాలాజీ నాయక్ ,బీజేపీ టీచర్స్ సెల్ జిల్లా కన్వీన్ వి. హాథిరామ్ నాయక్, మండల ఉపాధ్యక్షులు రాములు నాయక్, కిసాన్ మోర్చ అధ్యక్షులు బాల నాయక్, భద్రు నాయక్, సుక్కో తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 28న "మాదిగల జోడో యాత్రను" జయప్రదం చేయండి



**–మాదిగ జే.ఏ.సి. రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మోదుగు.జోగారావు**

కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– ఈనెల 28న ఖమ్మంలో జరుగు "మాదిగల జోడో యాత్రను" జయప్రదం చేయాలని మాదిగ జే.ఏ.సి. రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మోదుగు.జోగారావు పిలుపునిచ్చారు. సోమవారం పట్టణపరిధిలోని మేదర బస్తీలో జరిగిన మాదిగ సంఘాల జే.ఏ.సి. ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జోగారావు మాట్లాడుతూ యస్.సి.ల వర్గీకరణలో మాదిగలకు 12% రిజర్వేషన్ వాటా సాధనకై తెలంగాణ రాష్ట్ర సాధకులు,ఉస్మానియా విద్యార్థి ఉద్యమ జే.ఏ.సి. చైర్మన్, రాష్ట్ర తొలి యస్.సి. కార్పొరేషన్ చైర్మన్, మాదిగ జే.ఏ.సి.వ్యవస్థాపకులు డా.పిడమర్తి.రవి నాయకత్వంలో యస్.సి. వర్గీకరణ సాధనలో జనాభా దామాషా ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో అతి పెద్ద కులం అయిన మాదిగలకు 12%రిజర్వేషన్ కల్పించాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి మాదిగల ఆవశ్యకతను తెలియజేస్తూ ఈ నెల 21 నుంచి మాదిగలకు 12% రిజర్వేషన్ సాధన కోసం ఏకైక లక్ష్యంతో "మాదిగల జోడో యాత్రను" హైదరాబాద్,అమీర్ పేట్, హరిజన బస్తీ నుంచి ప్రారంభించారని తెలిపారు. ఈ "మాదిగల జోడో యాత్ర" ఈ నెల 28న ఖమ్మం మయూరి సెంటర్ కు చేరుకుంటుందని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా మాదిగ జే.ఏ.సి. రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు,నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు, గ్రామ స్థాయి నాయకులు, విద్యార్థులు, ఉద్యోగులు, ఉద్యమకారులు, మాదిగ జే.ఏ.సి. అనుబంధ సంఘాల నాయకులు, మేధావులు, కళాకారులు,శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో మాదిగల జోడో యాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారులు వేల్పుల నరసింహారావు, కొత్తగూడెం నియోజకవర్గం ఇన్ చార్జి భీమ్ రాజ్, పోతురాజు, నాగరాజు, వెంకట్,సెల్వరాజ్, సురేష్, నరేష్, కుమార్, మహేష్, రమణారావు, కోటేశ్వరరావు, విజయ్ కుమార్ తదితరుల పాల్గొన్నారు.

# సింగరేణియులకు రూ.కోటి ప్రమాదభీమా

**– అధికారికంగా ప్రకటించిన సిఎం రేవంత్‌రెడ్డి**

**– ఆనందోత్సహాల్లో సింగరేణియులు**



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్న్యూస్) – చీకటి సూర్యులుగా పిలవబడుతున్న ప్రభుత్వరంగ సంస్థ సింగరేణిలో పనిచేస్తున్న ఉద్యోగులకు, కార్మికులకు ఉచితంగా కోటి రూపాయాల ప్రమాదభీమా పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారికంగా ప్రకటించడంతో సింగరేణియుల్లో ఆనందోత్సహాలు వెల్లువెత్తుతున్నాయి. అయితే ఈ నెల 25వ తేదీన సింగరేణి కొత్తగూడెం ఏరియాలో సోలార్ ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు పాల్గొన్న సందర్భంలో సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం సూచన ప్రాయంగా ప్రకటించిన విషయం విధితమే. ఈ విషయాన్ని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ద్వారా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడంతో భూగర్భ గనుల్లో పనిచేస్తున్న కార్మికులకు, ఉద్యోగులకు ఈ పథకం అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. అంతేకాకుండా బ్యాంకర్లతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకున్నట్లు కూడా వెల్లడించారు. రోడ్డు ప్రమాదాల్లో, అకాల మరణం, శాశ్వతంగా దివ్యాంగులైన సిబ్బందికి ఈ భీమా పథకం వర్తించే విధంగా చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు ఉద్యోగంలో ప్రమాద భీమా రూ.40 లక్షలుగా ఉంది. ఈ పథకాన్ని మరింతంగా పెంచడం వలన కార్మికవర్గానికి ఎంతో మేలు జరుగుతుందని ఏఐటియుసి, ఐఎన్‌టియుసి నాయకులతో పాటు జిల్లాకు చెందిన ఎమ్మెల్యే కూడా తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. సిఎండి బలరాం ఈ పథకం విషయంపై సభావేదికగా ప్రకటించగానే ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రి ఇందుకు సంబందించిన వివరాలను ఆ వేదిక పై నుండి సిఎండిని అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికవర్గానికి సామాన్య ప్రజలకు సైతం అందుబాటులో ఉండే విధంగా పనిచేస్తుందని ఈ పథకం చెప్పకనే చెబుతుంది.

## ఎంపిటిసి కృష్ణ కుమారి దశ దిన కర్మ లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



మణుగూరు,సూర్య (మేజర్ న్యూస్)– మండలపరిధిలోని పగిడేరు గ్రామం లో సి పి యం పార్టీ నాయకురాలు, మాజీ సర్పంచ్, ప్రస్తుత ఎంపిటిసి కుంజా. కృష్ణ కుమారి దశ దిన కర్మ సభ లో కాంగ్రెస్ నాయకులు పాల్గొని చిత్ర పటానికి పూలు వేసి ఘన నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిల ఫోరమ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిపూడి. కోటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ పినపాక నియోజకవర్గం కో ఆర్డినేటర్ కాటిబోయిన. నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీ విగ్రహం ధ్వంసం చేయడం సరైనది కాదు

**–నిందితులను వెంటనే అరెస్టు చేయాలి**

**–మహాసభ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు "పెండ్యాల"**



కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్) – సిద్దిపేట మండలం బక్రీద్ చెప్యాలా గ్రామం లో జాతిపిత మహాత్మా గాంధీజీ విగ్రహాన్ని కొందరు దుండగులు ధ్వంసం చేయడం సరైనది కాదని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సభ్యులు పెండ్యాల విజయభాస్కర్ అన్నారు. ఇలాంటి చర్యల ను తీవ్రంగా ఖండిస్తూ ఘటనకు పాల్పడిన దుండగులను గుర్తించి వెంటనే అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జాతి పితగా పేరు గడించిన మహాత్మా గాంధీ శాంతి మార్గంలో దేశానికి స్వాతంత్రాన్ని తెచ్చి పెట్టారని గుర్తు చేశారు. ఇటువంటి దేశ నాయకుల విగ్రహాలను ధ్వంసం చేసేవారిని కఠినంగా శిక్షించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అన్నారు.

# కష్టాలు తీర్చగా.. సాగు సంతోషంగా..

**–ఎండిపోతున్న పంటలకు ప్రాణం..**

**–అన్నదాతల్లో ఆనందం..**

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – రైతుల కష్టాలు.. రైతులకే తెలుసు అంటారు... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి తనయుడు, మాజీమంత్రి, గిరిజన రైతుల బాంధవుడు జలగం ప్రసాద్ బాబు కష్టకాలంలో ఉన్న గిరిజన రైతులకు ఆసరాగా నిలిచి వారి కళ్ళల్లో ఆనందాన్ని నింపారు. ఆయన చొరవతో ఎండిపోతున్న వందల ఎకరాల పంట పొలాలకు జీవం పోశారు. మండల పరిధిలోని గిరిజన గ్రామం వెంకటాపురంలో గతంలో ఐటిసి సంస్థవారు బోర్ వేశారు. ఆ బోరు మరమతులకు నోచుకోక మూలన పడింది. గత సంవత్సరం జేవియర్ ట్రస్ట్ ద్వారా మాజీమంత్రి జలగం ప్రసాద్ రావు బాబు సంబంధిత అధికారులతో మాట్లాడి బోరు మరమ్మతులు చేయించి విద్యుత్ సరఫరా, నూతన మోటర్ ను ఏర్పాటు చేశారు. ఈ ఏడాది బోరు రిపేరుకు రావడంతో మరమతులు చేయించేవారు లేక వేసవి కాలం దృష్ట్యా పంట పొలాలు ఎండిపోతున్నాయని గిరిజన రైతులు మాజీ మంత్రి దృష్టికి తీసుకు వెళ్లడంతో రైతుల కష్టాలు తెలిసిన ఆయన జేవియర్ ట్రస్ట్ ద్వారా సోమవారం నూతన మోటర్ ఏర్పాటు చేయడంతో అన్నదాతల కళ్ళల్లో ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ రైతులు మాట్లాడుతూ ఎండిపోతున్న పంటలకు సాగునీరు అందించేందుకు సహాయ సహకారాలు అందించిన జేవియర్ ట్రస్ట్ అధినేత, మాజీమంత్రి జలగం ప్రసాద్ బాబు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# ఆదర్శజీవి తుమ్మలపల్లి శాంతమ్మ ..



భర్త మార్గంలో నడిచిన ధన్యజీవి - మాధారంలో జరిగిన సంస్మరణ సభలో వక్తలు

సింగరేణి సూర్య మేజర్ న్యూస్ : సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి 26) మండల పరిధిలోని మాదారంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నేత తుమ్మలపల్లి అప్పయ్య సహధర్మచారిణి తుమ్మలపల్లి శాంతమ్మ ఆదర్శజీవి అని ప్రముఖ కవి జయరాజ్, సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు రాయల చంద్రశేఖర్,మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య లు అన్నారు. కారేపల్లి మండలం మాధారంలో సోమవారం తుమ్మలపల్లి శాంతమ్మ సంస్మరణ సభ జరిగింది.శాంతమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లుఅర్పించారు.కవి జయరాజ్ అమరులను కీర్తిస్తూ పాటలు పాడారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. తుమ్మలపల్లి అప్పయ్య తాను నమ్మిన సిద్దాంతం కోసం కుటుంబానికి మార్గనిర్దేశం చేసి అదే మార్గంలో నడిపించారన్నారు. అప్పయ్య అమరుడ్కైనా జీవతభాగస్వామి శాంతమ్మ తన కుమారులను కమ్యూనిస్టులగామార్చారన్నారు. ఉద్యమంలో పెద్దకుమారుడు తుమ్మలపల్లి హన్మంతరావు అమరుడైనాడని, చిన్నకుమారుడు సీనియర్ జర్నలిస్టుగా తుమ్మలపల్లి ప్రసాద్ అదే మార్గంలో ఆదర్శభావాలతో నడవటం ఆ కుటుంబం ఉక్కు క్రమశక్షణకు నిదర్శనమన్నారు. అమరులైన తుమ్మలపల్లి అప్పయ్య%--%శాతమ్మ,తుమ్మలపల్లి హనుమంతరావు నేటి తరానికి మార్గదర్శకలన్నారు.ఈకార్యక్రమంలో ఇల్లందు మున్సిఫల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు(డీవీ),సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్,సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ నాయకులు చంద్రా అరుణ, గుగులోత్‌తేజా,ఎన్డీ రాకేష్,దారావత్ సక్రు,పులకాని సత్తిరెడ్డి,రావుల నాగేశ్వరరావు,కాంగ్రెస్ నాయకులు పులగంట్ల మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో కార్యక్రమం ను విజయవంతం చేయండి

ఎంపీడీఓ యం.యర్రయ్య



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ : మార్చి నెల 3 నుంచి జరగనున్న పల్స్ పోలియో కార్యక్రమం ను విజయవంతం చేయాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య పిలుపునిచ్చారు. మండల పరిషత్ కార్యాలయం లో సోమవారం పల్స్ కార్యక్రమం పై సమీక్ష సమావేశం ను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం లోని 32 గ్రామపంచాయతీలలో 1.971 మంది చిన్నారుల ను గుర్తించినట్లు తెలిపారు. 3 వ తేదిన రెండు రూట్ల నుంచి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. మొత్తం 21 కేంద్రాల వద్ద పల్స్ పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు తప్పనిసరిగా విధులు నిర్వహించాలని ఆదేశించారు.మెబైల్ టీమ్ ను కూడ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.అదే విధంగా 4..5 తేదిలలో వైద్య సిబ్బంది ఇంటింటా తిరిగి పోలియో చుక్కలు వేసే విధంగా కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది ఆశ కార్యకర్తలు ఏఎన్ఎంలు పంచాయతీ కార్యదర్శులు స్పెషల్ ఆఫీసర్లు తప్పనిసరిగా పాల్గొనాలని ఆదేశించారు. ఈ సమావేశంలో తహసిల్దార్ గౌరీ శంకర్,మండల పంచాయతీ అధికారి సిహెచ్ శివ, వైద్యులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయండి



బిజెవైఎం యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కారంగుల మురళీ కృష్ణ

బోనకల్, సూర్య (మేజర్ న్యూస్): రానున్న పార్లమెంట్ ఎన్నికలలో హ్యాట్రిక్ విజయం సాధించేందుకు బిజెపి పార్టీ తలపెట్టిన విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలని బిజెవైఎం యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కారంగుల మురళీ కృష్ణ అన్నారు. సోమవారం ఆయన సూర్య మేజర్ న్యూస్ తో మట్లాడుతూ నేడు బోనకల్ మండల కేంద్రంలో బిజెపి విజయ సంకల్ప యాత్రను పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, సానుభూతిపరులు, జయప్రదం చేయాలని అన్నారు. దేశ సంక్షేమం కోసం మోడీ చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలను రోడ్ షో ద్వారా ఈ యాత్రలో వివరించడం జరుగుతుందని అన్నారు. ఈ యాత్రలో కేంద్ర పరిశ్రమల మంత్రి మహేంద్ర నాథ్ పాండే, పార్లమెంటరీ బోర్డు మెంబర్ లక్ష్మణ్ లు హాజరవుతున్నట్లుగా తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నరేంద్ర మోడీని మూడవసారి ప్రధాన మంత్రి పదవిని అధిష్టించేలా ఆశీర్వదించాలన్నారు. ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రజలు బీజేపీ పట్ల సానుకూలంగా స్పందిస్తున్నారని, ఈ సారి ఎట్టి పరిస్థితుల్లోనూ ఖమ్మం నియోజక వర్గాన్ని బీజేపీ కైవసం చేసుకుంటుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రపంచంలోనే అత్యంత ఆదరణ పొందిన నేతగా వెలుగొందుతున్నారని, మోడీ ప్రభుత్వం దేశంలో ఆర్టికల్ 370 రద్దు, అయోధ్యలో రామ మందిరం నిర్మాణం సాకారం, అలాగే, చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు, డిజిటల్ పేమెంట్లు, జన్ దన్ యోజన పథకం అమలు, తెలంగాణలో గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు, కాజీపేట లో రైల్వే వ్యాగన్ యూనిట్, బీబీ నగర్ లో ఎయిమ్స్, నిజామాబాద్ లో పసుపు బోర్డు ఏర్పాటు, రామగుండంలో ఎరువుల ఫ్యాక్టరీ పునరుద్ధరణ లాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి, మూడోసారి ముచ్చటగా ప్రజల ముందుకు వస్తున్నారని, పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో బిజెపి పార్టీ నరేంద్ర మోడీ మూడోసారి విజయం సాధిస్తారని అన్నారు.

# తమ్మినేని పరామర్శించిన కందడా



ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ : సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఇటీవల అనారోగ్యానికి గురైన విషయం తెలిసిందే.మండలంలోని తెల్దారుపల్లి గ్రామంలో సోమవారం తమ్మినేనిని ఆంధ్రప్రదేశ్ సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కందాడ మురళి పరామర్శించారు.ఈ సందర్భంగా గత స్మృతులను నెమరు వేసుకున్నారు.తమ్మినేని త్వరగా కోలుకొని ప్రజా జీవితంలోకి రావాలని మురళి ఆకాంక్షించారు.అనంతరం ఇటీవల ప్రమాదానికి గురైన సిపిఎం సీనియర్ నాయకురాలు బత్తుల హైమావతి,సిపిఎం సీనియర్ నాయకులు పి. సోమయ్య సతీమణి సుశీలమ్మను పరామర్శించి వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.వీరంతా త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం సిపిఎం సీనియర్ నాయకులు పి.సోమయ్య,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి ఏకాగ్రతతో పరీక్షలు రాయాలి

**ఉత్తమ ఫలితాలు సాధించాలి**

**విద్యార్థులు మానసిక ఒత్తిడి ని అధిగమించాలి**

**డాక్టర్.శివకృష్ణ,న్యూరో, సైకియాట్రిస్ట్**

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ : మండలం లోని సింగారెడ్డిపాలెం గురుకుల పాఠశాలలో సోమవారం 10వ తరగతి ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రిన్సిపాల్ ఈవూరి ప్రమీలా ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన శాన్వి హాస్పిటల్ న్యూరో సైకియాట్రిస్ట్ డాక్టర్.శివకృష్ణ మాట్లాడుతూ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు మానసిక ఒత్తిడిని అధికమించాలని సూచించారు.పరీక్షలకు హాజరు కానున్న పదో తగరతి,ఇంటర్ విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణం లో ఉండాలని అన్నారు.అలాగే మనోధైర్యం కలిగి, ఆత్మవిశ్వాసం తో ఉండాలని అన్నారు.సరైన మోతాదులో ఆహారం తీసుకోవాలని సూచించారు.ముందుగా విద్యార్థులు పరీక్షలు అంటే భయం వీడాలని అన్నారు. మనస్సు ను ప్రశాంతంగా నిలిపేందుకు కృషి చేయాలని అన్నారు. ఏకాగ్రతతో పరీక్షలు వ్రాసి, ఉత్తమ ఫలితాలు సాధించాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల కోసం ఇలాంటి కార్యక్రమాలు చేపటిన ప్రిన్సిపాల్ ప్రమీల ను



ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం డాక్టర్ను ఉపాధ్యాయులు అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం కు అధ్యక్షతగా మున్సిపల్ ఈఊరి ప్రమీల వహించారు. టిపిఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల అరుణ,తిరుమలాయపాలెం పేరెంట్స్ కమిటీ చైర్మన్ పి వేణుగోపాల్,నేలకొండపల్లి పేరెంట్స్ కమిటీ చైర్మన్ బి సుధాకర్,తిప్పర్తి సైదులు, తంగిరాల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ఖమ్మం సూర్య మేజర్ న్యూస్...

ఖమ్మం నగరంలోని గాంధీ చౌక్ లోని 33/11 కెవి, శివాలయం 11కెవి నందు ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఆపరేషన్ డీఈ నంబూరి రామారావు తెలిపారు.కొత్త డిటిఆర్ కనెక్షన్ ఏర్పాటు,కరెంట్ పోళ్ల మార్పు కారణంగా సరఫరా నిలిపివేస్తున్నట్లు చెప్పారు.సరఫరా నిలిపివేయు ఏరియాలు ట్రంక్ రోడ్డు,కాల్వ ఒడ్డు,హనుమాన్ టెంపుల్,శివాలయం,బొక్కలగడ్డ,పంపింగ్ వెల్ రోడ్డు,హిందూ స్మశాన వాటిక రోడ్డు,రంగనాయకుల గుట్ట లకు వర్తించును.విద్యుత్ వినియోగదారులు పవర్ కట్ కు సహకరించాలని కోరారు.

# మీడియా అకాడమీ చైర్మన్‌గా శ్రీనివాస్ రెడ్డి నియామకం పట్ల హర్షం

**- ఖమ్మం రూరల్ ఐజేయు జర్నలిస్టుల కేక్ కటింగ్**



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :** తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ గా కె శ్రీనివాస్ రెడ్డి నియామకం పట్ల ఖమ్మం రూరల్ మండల టి యు డబ్ల్యూ జే (ఐ జేయు) సభ్యులు సోమవారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వరంగల్ క్రాస్ రోడ్డులోని సిపిఐ కార్యాలయంలో కేకును కట్ చేసి పాత్రికేయులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణలో ఎల్లప్పుడూ ముందుండే శ్రీనివాస్ రెడ్డిని ప్రభుత్వం గుర్తించి నియమించడం శుభ పరిణామం అంటూ పేర్కొన్నారు. 50 ఏళ్ల జర్నలిజ జీవితంలో ఎటువంటి మచ్చలేని శ్రీనివాస్ రెడ్డి నేడు తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ గా ఎన్నికవ్వడం జర్నలిస్టుల సమాజానికి ఎంతో శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు నర్సింగ్ రంగారావు( మన తెలంగాణ), పెరుమళ్ళపల్లి రమేష్ బాబు( నవభూమి ),యాస లక్ష్మారెడ్డి( దిశా), బంక అశోక్( ప్రజాపక్షం), మద్దెల లక్ష్మణ్( నమస్తే తెలంగాణ), వెలుతురు వీరాకుమార్( సూర్య) కొండపర్తి రఘురాం( జనం సాక్షి) పాల్గొన్నారు.

## నీరు లేని గ్రామాలకు త్రాగు నీరు అందించడమే : తంబూరి

***నూతన భావి శంకుస్థాపన***



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :** ఖమ్మం రూరల్ మండలం గోళ్లపాడు గ్రామంలో మంచినీటి సరఫరా కోసం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్ది మల్లారెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ రెవిన్యూ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రధాన అనుచరులు తంబూరి దయాకర్ రెడ్డి నూతన భావి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమం మద్ది వీరారెడ్డి తేజావత్ పంతులు నాయక్ మండడి వెంకటరెడ్డి మద్ది కిషోర్ రెడ్డి మొక్క శేఖర్ తొండల రవి బోసు రెడ్డి రుద్ర వెంకటేశ్వర్లు ఉపేందర్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఐపీఎస్‌ల బదిలీలు

***మల్టీజోన్ 1 ఐజిగా రంగనాథ్... నార్కోటిక్స్ ఎస్పీగా శరత్***




రాష్ట్రంలో పనిచేస్తున్న ఇద్దరు ఐపీఎస్ లను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్ క్రైమ్స్ విభాగంలో పనిచేస్తున్న ఏవి. రంగనాథను మల్టీ జోన్ వన్ ఐజిగా, సెంట్రల్ జోన్ డిసిపిగా పనిచేస్తున్న శరత్ చంద్ర పవార్ ను నార్కోటిక్స్ ఎస్పీగా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. రాబోయే రెండు మూడు రోజుల్లో పోలీస్ శాఖలో పెద్ద ఎత్తున బదిలీలు ఉన్నట్లు సమాచారం.

# మీటర్ రీడింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని విద్యుత్ శాఖ సీఎండీకి వినతి



**ఖమ్మం,సూర్య మేజర్ న్యూస్ :** గత 22 ఏళ్లుగా విద్యుత్ సంస్థకు పీస్ రేటు పద్ధతి ద్వారా పని చేస్తున్న మీటర్ రీడింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి దోమకొండ సునీల్ కుమార్,గుమ్మడి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సోమవారం వరంగల్ వెళ్లి విద్యుత్ శాఖ ఛైర్మెన్ మేనేజింగ్ డైరెక్టర్(సిఎండీ) కర్నాటి వరుణ్ రెడ్డి ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండ,వాన అనే తేడా లేకుండా 15 రోజులు విద్యుత్ సంస్థ కొరకు పని చేస్తున్నామని తెలిపారు. మిగిలి ఉన్న సర్వీస్ లకు 1/3 విధానం ప్రవేశ పెట్టడంతో మాకు మరిన్ని కష్టాలు ప్రారంభమయ్యాని ఆవేదన వ్యక్తంచేశారు. (మీటర్ రీడింగ్ కార్మికులకు 1/3 బిల్లింగ్ విధానంను రద్దు చేసి నెలరోజులు పని కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కనీస వేతనం అమలు చేయాలని కోరారు. మేనేజ్మెంట్ తరపు చేసే బిల్లింగ్ షెడ్యూల్ ప్రకారం కాకుండా,వారికి ఇష్టమైన తేదీల్లో వెళ్లి బిల్లింగ్ చేస్తున్నారని గుర్తు చేశారు. దీంతో గృహజ్యోతి స్కింకు,మాకు తీవ్ర ఇబ్బంది నెలకొందని తెలిపారు. కాబట్టి వంద శాతం బిల్లింగ్ ను మాకు పూర్తి స్థాయిలో ఇస్తే,పని చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. విద్యుత్ శాఖ సిఎండీ ని కలిసిన వారిలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వేమారి వీరయ్య,బూరాల చిరంజీవరావు,సహాయ కార్యదర్శులు వెలిసే రాజా,ఎలుకటి ప్రకాష్,ఇమ్మడి విజయ్ కుమార్,సిహెచ్.నాగేశ్వరరావు ఉన్నారు.

## ఎగ్జామ్ సెంటర్స్ కు ఉచిత ఆర్టీసీ ప్రయాణం




**ఖమ్మం,సూర్య మేజర్ న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా ఈనెల 28 నుంచి వచ్చే నెల 19 వరకు ఇంటర్మీడియెట్ ఎగ్జామ్స్ రాసే స్టూడెంట్స్ కు ఏమాత్రం ఆలస్యం కాకుండా సెంటర్స్ కు చేర్చేందుకు ఆర్టీసీ సంస్థ ఖమ్మం రీజియన్ లోని అన్ని డిపోల పరిధిలో ఉచిత బస్ సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆర్టీసీ ఆర్ఎం సిహెచ్.వెంకన్న స్పష్టం చేశారు. బస్ పాస్ వ్యాలీడిటి కలిగిన స్టూడెంట్స్ కు రూట్ తో సంబంధం లేకుండా...హాల్ టిక్కెట్ పై ఉన్న ఎగ్జామ్ సెంటర్ కు ఉచితంగా ప్రయాణించవచ్చని సూచించారు. బస్ పాస్ లేని స్టూడెంట్స్ నుంచి ఎగ్జామ్ సెంటర్ వరకు సాధారణ ఛార్జీతో ప్రయాణం చేయవచ్చని అన్నారు. బస్ పాస్ వ్యాలీడిటి కలిగిన స్టూడెంట్స్ ,కాంబినేషన్ టిక్కెట్ తీసుకొని ఎక్స్ ప్రెస్ బస్ లో కూడా ఎగ్జామ్ సెంటర్ వరకు వెళ్లొచ్చని తెలిపారు. ఎగ్జామ్ తో సంబంధం లేకుండా హాలిడే రోజు కూడా నిబంధనలకు లోబడి బస్ లో ప్రయాణం చేయొచ్చని అన్నారు. ఎటువంటి బస్ పాస్ లేకున్నా మహాలక్ష్మి స్కింలో భాగంగా విద్యార్థినిలు ఉచితంగా పల్లెవెలుగు, ఎక్స్ ప్రెస్ బస్ లలో ఎగ్జామ్ సెంటర్ వరకు ఉచితంగా ప్రయాణం చేయొచ్చని ఆర్ఎం సూచన చేశారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 8 డిపోలలో ని బస్‌లు ఎగ్జామ్స్ సెంటర్స్‌కు సర్వీస్ ఉంటోందని స్పష్టం చేశారు.

# కమ్యూనిస్టుల జోలికి వచ్చి కందాల రాజకీయ సమాధి అయ్యిండు

**- సిపిఐ జిల్లా సమితి సభ్యుడు పుచ్చకాయల కమలాకర్**



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యేననే అధికార అహంకారంతో విర్రవీగుతూ కమ్యూనిస్టుల జోలికి వచ్చిన కందాల ఉపేందర్ రెడ్డికి రాజకీయ సమాధి కట్టినట్లు సిపిఐ జిల్లా సమితి సభ్యులు పుచ్చకాయల కమలాకర్ పేర్కొన్నారు. ఖమ్మం రూరల్ మండలంలోని దారేడు గ్రామంలో మాజీ సర్పంచ్ సొంటి చక్రపాణి ఐదవ వర్ధంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన స్మారక స్తూపం వద్ద ఏర్పాటుచేసిన అరుణ పతాకాన్ని సీనియర్ కామ్రేడ్ నారాయణరెడ్డి (అందుడు) ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కమ్యూనిస్టులను కనుమరుగు చేయాలని ఎంతోమంది ప్రయత్నం చేశారని ఆఖరికి వారే కాలగర్భంలో కలిసిపోయారన్నారు. అధికారం కోసం అనేక జెండాలు పుట్టుకొచ్చి అధికారం పోయిన తర్వాత కనుమరుగవుతుంటాయన్నారు .కానీ పేదల పక్షపాతిగా నిలిచే ఎర్ర జెండా ఎప్పటికీ అజరామరమేనని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తురుగంటి సంగయ్య ,ఖమ్మం జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బత్తిని సీతారాములు, బండి ఉపేందర్, మండల నాయకులు బత్తిని వెంకన్న , షేక్ సూర్య , షేక్ జిలాని , పల్లపాటి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్లకు శంకుస్థాపన

**ఎర్రుపాలెం సూర్య మేజర్ న్యూస్ :-** మండల పరిధిలో డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క నిధుల నుండి ఎన్ఆర్ఈజీఎస్ నుండి మంజూరైన సిసి రోడ్లకు ఎంపీడీవో బి సురేందర్,ఎంపీపీ దేవరకొండ శిరీష,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులతో కలిసి సోమవారం నారాయణపురం గ్రామంలో 4 లక్షలు, ఎర్రుపాలెంలో 5 లక్షలు, కండ్రిక గ్రామంలో 3 లక్షలు మంజూరైన సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బండారు నరసింహారావు శ్రీనివాస్ రెడ్డి, క్లస్టర్ ఇన్చార్జిలు యన్నం పిచ్చిరెడ్డి, గూడేటి బాబురావు,కంచర్ల వెంకట నరసయ్య,అనుమోలు కృష్ణారావు, సొసైటీ చైర్మన్ వెన్నపూస కృష్ణారెడ్డి,సొసైటీ వైస్ చైర్మన్ కడియం శ్రీనివాసరావు,షేక్ ఇస్మాయిల్, మీడియా ఇంచార్జ్ మల్లెల లక్ష్మణరావు,శీలం వెంకటరామిరెడ్డి, ఎంపీటీసీ దోమందల సామేలు,దేవరకొండ రాజీవ్ గాంధీ,శ్రీనివాస రావు,రావూరి నాగబాబు,బుర్రా వెంకట నారాయణ, దేవరకొండ వెంకట రత్నం, దూపుకుంట్ల పుల్లారావు, వెంకటేశ్వర్లు,దేవరకొండ అనిల్ కుమార్ (ఏసు), నండ్రు జనార్దన్, తక్కెళ్ళపాటి వెంకటేశ్వర్లు, దేవరకొండ ప్రభాకర్ నారాయణపురం గ్రామ అధ్యక్షులు దొమందుల నాగేశ్వరరావు,రాజుపాలెం మాజీ సర్పంచ్ బూసిపల్లి వెంకట రెడ్డి,వేముల శ్రీనివాసరావు, వేముల వెంకటేశ్వరరావు, కర్నాటి సుధాకర్ రెడ్డి, బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి, కృష్ణార్జున రాజు,వెజెండ్ల శ్రీనివాసరావు,పంచాయతీ కార్యదర్శులు ఎన్ నాగేశ్వరరావు, స్రవంతి, అర్చన,రవికుమార్, మండల నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు,యూత్ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# పొజిషన్ సర్టిఫికెట్లు ఇచ్చారు.... స్థలాలు చూపించాలి...

- 800 మందికి ఇచ్చిన స్థలాలకు నెంబరింగ్ వేయాలి
- పొజిషన్ సర్టిఫికెట్ గడువు కూడా ముగియనుందా....
- గ్రీవెన్స్ డేలో కలెక్టర్‌కు వినతిపత్రం అందించిన లబ్ధిదారులు
- స్పందించిన కలెక్టర్... అమలు చేయాలని తహశీల్దార్‌కు ఆదేశం



కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – మున్సిపాలిటీ పరిధిలోని అర్హులైన ఇండ్లు కానీ, ఇండ్ల స్థలాలు లేని పేద ప్రజలకు ఇచ్చిన ఇండ్ల స్థలాలకు తక్షణమే నెంబరింగ్ వేసి లబ్ధిదారులకు స్థలాలు చూపించాలని లబ్ధిదారులు కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన గ్రీవెన్స్‌డే కార్యక్రమంలో లబ్ధిదారులు కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. గత రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు హాడవుడిగా 800 మంది అర్హులైన వారికి స్థలాలను పంపిణి చేశారు. సింగరేణి ప్రధాన కార్యాలయానికి సమీపంలో గల భూమిని మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఆనాటి రెవెన్యూ అధికారులతో స్థలాలను పరిశీలించి వెంటనే పట్టాలు ఇవ్వాలని ఆదేశించారు. సదరు ఆదేశాల మేరకు కొత్తగూడెం క్లబ్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వనమా తన చేతుల మీదుగా ఎంపిక చేసిన అర్హులైన 800 మందికి పొజిషన్ సర్టిఫికెట్లను అందించిన విషయం విధితమే. అనుకన్నట్లుగానే రాష్ట్రంలో సాధారణ ఎన్నికలు జరగడంతో పాటు రాష్ట్రంలో ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వం పోయి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. అదేవిధంగా లబ్ధిదారులకు పొజిషన్ సర్టిఫికెట్లు అందించిన వనమా కూడా ఓటమి పాలయ్యారు. దీంతో ఒక్కొక్కరికి 75 గజాల చొప్పున భూమిని కేటాయిస్తూ పొజిషిన్ సర్టిఫికెట్లు కూడా జారి చేసినప్పటికి ఆ స్తలాలను లబ్ధిదారులకు చూపించడంలో రెవెన్యూ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారు. పొజిషన్ సర్టిఫికెట్లు పొందిన లబ్ధిదారులు తరచు తమకు స్తలాలు చూపించాలంటూ కోరినప్పటికి ఇదిగో అదిగో అంటూ తిప్పుకున్నారే తప్ప లబ్ధిదారులకు న్యాయం చేయలేదు. దీంతో లబ్ధిదారులతో కూడిన కొంతమంది యువకులు పొజిషన్ సర్టిఫికెట్ల ఇండ్ల స్తలాలను చూపించాలంటూ సోషల్ మీడియా ద్వారా రెవెన్యూ అధికారులతో పాటు జిల్లా ఉన్నతాధికారులకు కూడా విజ్ఞప్తి చేశారు. అయితే సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలకు వినతిపత్రం అందించారు. దీంతో స్పందించిన కలెక్టర్ కొత్తగూడెం తహశీల్దార్‌కు వీడియో కాల్ ద్వారా మాట్లాడటమే కాకుండా లబ్ధిదారులకు స్తలం వద్ద హద్దులు చూపించడమే కాకుండా నెంబర్లు వేయాలని ఆదేశించారు. తహశీల్దార్ కూడా స్తలాలకు నెంబర్లు వేయడంతో పాటు లబ్ధిదారులకు కేటాయించేందుకు చర్యలు తీసుకున్నామని కలెక్టర్‌కు వివరించారు. తహశీల్దార్ లబ్ధిదారులను వెంట పెట్టుకొని పేదలకు కేటాయించిన భూమి వద్దకు వెళ్లడం జరిగింది. పరిస్తితిని గమనించిన లబ్ధిదారులు ఆ భూమి వద్ద ఎలాంటి పని జరగడం లేదని తహశీల్దార్ తమను తప్పుదారి పట్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా 5 నెలల క్రితం లబ్ధిదారులకు ఇచ్చిన పొజిషన్ సర్టిఫికెట్ల గడువు కూడా ముగిసిపోయే ప్రమాదముందని దాని కాలపరిమితి ముగియకముందే స్తలాలు తమకు కేటాయించాలని కోరారు. అలాగే ఇప్పటి వరకు ఎందుకు స్తలం చూపలేదని వేరే కారణాలు చెప్పకుండా తక్షణమే వారికి స్థలాలు చూపించాలని కలెక్టర్ ఆదేశాలను తూచా... తప్పకుండా పాటించాలని, తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

# ఉద్యోగం ఇప్పిస్తానని మోసం చేసిన కేటుగాడు..

- డబ్బులు ఇప్పించాలని కలెక్టర్‌కు బాధితురాలి వినతి



కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్‌న్యూస్)– మణుగూరు పట్టణంలో ఉద్యోగం ఇప్పిస్తానని ఘరానా మోసం చేశాడని ఇప్పటి డబ్బులు ఇవ్వలేదని ఆ కేటుగాడి నుండి తనకు డబ్బులు ఇప్పించాలని బాధితురాలు సుభద్ర కలెక్టర్‌ని కోరారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో దరఖాస్తును అందచేసింది. మణుగూరు ఆసుపత్రిలో తన కూతురికి ఉద్యోగం ఇప్పిస్తానని మోసం చేసిన రాజాపై పోలీసు కంప్లైంట్ ఇచ్చినా స్పందించ లేదని ఆవేదన వ్యక్తం చేసింది. వివరాల్లోకి వెళితే..భద్రాద్రి జిల్లా మణుగూరు పట్టణంలో జరిగిన ఉదంతం మాలోతు రాజా మణుగూరు వంద పడకల ఆసుపత్రిలో కాంట్రాక్టు ఉద్యోగి కాని పెద్ద కేటుగాడు. మణుగూరు చాపలబజార్ చెందిన పెరుగు సుభద్ర ఒక ప్రైవేటు పాఠశాలలో ఆయగా పనిచేస్తుంది ఏంతో కష్టపడి తన కూతుర్ని బిఎస్సి నర్సింగ్ చదివించింది 2020 సంవత్సరంలో వంద పడకల ఆసుపత్రిలో కాంట్రాక్టు పోస్టు ఇప్పిస్తానని సదరు రాజా సుభద్రని నమ్మించి లక్ష రూపాయలకు బేరం కుదుర్చుకుని అడ్వాన్స్‌గా రూ.50,000 లు తీసుకుని నాటి నుండి నేటి వరకు రేపు మాపు అని దాటవేస్తున్నాడు. రాజా మోసం చేశాడని సుభద్ర మణుగూరు పోలీసులని ఆశ్రయించి ది 26-08-2020 న కంప్లైంట్ ఇచ్చింది కాని ఖాకీలు స్పందించలేదు. చేసేది లేక ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్నానని ఆ కేటుగాడు నుండి తనకు డబ్బులు ఇప్పించాలని బాధితురాలు కలెక్టర్‌ని వేడుకుంది.

# గౌతంపూర్ కమ్యూనీటిహాల్‌లో ఏసీలను ఏర్పాటు చేయాలి

- ఐఎన్‌టియుసి ఏరియా వైస్‌ప్రెసిడెంట్ రజాక్



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని గౌతంపూర్ కమ్యూనీటిహాల్‌లో త్వరితగతిన ఏసీలను ఏర్పాటు చేయాలని ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డిరజాక్ వర్క్ షాప్ హెచ్.ఓ.డి టి.శ్రీకాంత్‌ను కోరారు. సోమవారం ఏరియా వర్క్‌షాప్‌లో హెచ్.ఓ.డితో రజాక్ మాట్లాడుతూ గౌతంపూర్‌లోని కమ్యూనిటీ హాల్‌ను గత 5 నెలల క్రితం (రెన్యూవేషన్) ఫాల్ సీలింగ్, టైల్స్, ఫ్లోర్, ఏసికి సంబంధించిన వైరింగ్ పనులన్నీ పూర్తి చేశారని, ఏ.సీలు మాత్రం ఏర్పాటు చేయలేదన్నారు. రాబోయే రోజులలో ఎండలు బాగా ముదురుతున్నందున శుభకార్యాలకు, పెళ్లి, రిసెప్షన్లకు ఇబ్బంది కలగకుండా ఏ.సీ సౌకర్యం త్వరగా కల్పించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన హెచ్‌ఓడి త్వరలోనే ఏసీ ఏర్పాటు చేస్తామని తెలియజేశారు.

# విద్యార్థుల చదువులకు ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు

- తహశీల్దార్ రాఘవరెడ్డి

మణుగూరు,సూర్య (మేజర్‌న్యూస్) – పట్టణపరిధిలో 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ పరీక్షల కోసం విద్యార్థులు ఉదయం ప్రిపేర్ అవుతున్నారని.. అట్టి చదువుకునే పిల్లలకు తెల్లవారుజామున 3 గంటల నుండి 8 గంటల వరకు అన్ని మతాల ప్రార్థనా మందిరాలైన చర్చిలు, మసీదులు, దేవాలయాల్లో మైకులతో ధ్వనిచేసి ఇబ్బంది కలిగించవద్దని తాసిల్దార్ రాఘవరెడ్డి కోరారు. ఈ విషయంపై విరుద్ధంగా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడునని తహశీల్దార్ హెచ్చరించారు.

# బీట్ ఆఫీసర్ పై జరిగిన దాడిని ఖండిస్తున్నాం..



మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్) – మేడారం మహా జాతరలో బీట్ ఆఫీసర్ శ్రీనివాస్ పై అదిలాబాద్ ఎస్పీ గౌస్ ఆలం దాడి చేయడాన్ని మణుగూరు జూనియర్ అటవీ శాఖ అధికారుల సంఘం తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా జూనియర్ మ్యారీ అధికారుల సంఘం నాయకులు మాట్లాడుతూ శ్రీనివాస్ తన భార్యతో కలిసి సమ్మక్క సార్లమ్మలను దర్శించుకొని విధులకు హాజరు కావడానికి పోలీసులు అనుమతి తీసుకోని వెళుతున్న క్రమంలో ఎస్పీ దాడి చేశారని తెలిపారు.. ఈ విషయంపై ఉన్నతాధికారులతో పాటు మంత్రికి ఫిర్యాదు చేయనున్నట్లు వెల్లడించారు. దాడికి పాల్పడ్డ అదిలాబాద్ ఎస్పీపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నట్లు పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. మణుగూరులో ఫారెస్ట్ డివిజన్ కార్యాలయంలో జూనియర్ అటవీ శాఖ అధికారుల సంఘం నాయకులైన ప్రెసిడెంట్ వి.గోవిందు, వైస్ ప్రెసిడెంట్ ఎర్రయ్య, జనరల్ సెక్రటరీ పి.శ్యామ్, అరుణ , బాబురావు, భీమ్ చందర్ లు తెలిపారు.

# దేశం ముందుకుపోవాలంటే మోడీ మళ్లీ రావాలి

### మధిర సభలో బీజెపి శాసనసభ పక్ష నేత మహేశ్వర్ రెడ్డి



మధిర సూర్య మేజర్ న్యూస్ : మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటి అమల్లో ప్రజలను మోసం చేస్తుందని బీజెపి శాసనసభ పక్ష నేత మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. బిజెపి విజయ సంకల్పయాత్ర సోమవారం మధిర చేరుకున్న సందర్భంగా మధిర నియోజకవర్గం బిజెపి కన్వీనర్ ఏలూరు నాగేశ్వరావు అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజెపి శాసనసభ పక్ష నేత మహేశ్వర్ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం,60 సంవత్సరాల గా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని అన్నార సాక్షాత్ ఉప ముఖ్యమంత్రి హోదా లభించినప్పటికీ మధిర నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదని ఎదవ చేశారు. ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేయలేని పరిస్థితి వస్తుందన్నారు. మధిర నియోజకవర్గ నుండి నాలుగుసార్లు శాసనసభకు ఎన్నికై డిప్యూటీ సీఎం పదవి దళితుడికి దక్కినప్పటికీ దళితులకు న్యాయం జరగటం లేదని విమర్శించారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన నిరుద్యోగ భృతి ఏమైందన్నారు. మహిళలకు రూ.2500 పథకం ఎక్కడుం దన్నారు. కాంగ్రెస్ మోసపూరిత మాటలు నమ్మకుండా పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. దేశం ఇంకా ముందుకు వెళ్లాలంటే మళ్లీ మోడీ ప్రధానిగా రావాలని ఆయన తెలిపారు.ఆ దిశగా ప్రతి ఓటర్ ఆలోచించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు కొండపల్లి డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు నంబూరి రామలింగేశ్వరరావు, బాపట్ల రమేష్ రామిశెట్టి నాగేశ్వరావు సిలివేరు సాంబ మర్సకట్ల స్వర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.





# మూడోసారి బిజెపి అధికారంలోకి రావడం ఖాయం

### బిజెపి శాసనసభ పక్ష నేత మహేశ్వర్ రెడ్డి



వైరాసూర్యమేజర్ న్యూస్: వైరా నియోజకవర్గ కేంద్రంలో బిజెపి సంకల్ప యాత్ర నిర్వహించారు సంకల్ప యాత్రలో బిజెపి శాసనసభ పక్ష నేత మహేశ్వర్ రెడ్డి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు సంకల్ప యాత్రకు బైక్ ర్యాలీతో బిజెపి నాయకులు ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా రింగ్ రోడ్ సెంటర్లో మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలిచాయని అన్నారు కేంద్రంలో మోడీ నాయకత్వంలో మూడోసారి బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయం అని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో మోసపూరిత మాటలతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని విమర్శించారు కేంద్ర ప్రభుత్వ పథకాలను రాష్ట్ర ప్రభుత్వ పథకాలుగా చెప్పుకుంటున్నారని అన్నారు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారంటీ పథకాలు అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలకు బుద్ధి చెప్పాలి అని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీని బలోపేతం చేస్తాం రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో బిజెపి అభ్యర్థులు గెలవడం ఖాయమని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ వైరా నియోజకవర్గ ఇన్చార్జ్ నెల్లూరు కోటేశ్వరరావు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్ జిల్లా నాయకులు రమేష్ దామోదర్ రావు కొప్పూరు నాగేశ్వరరావు ఏలభద్రయ్య చిలుకూరు రమేష్ పాల్గొన్నారు



# జొగంట్ల శ్రీనివాసరావుకు డాక్టరేట్ ప్రధానం

**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్ :**

ఫిబ్రవరి 26 ఖమ్మం నగరం బిలాస్ పూర్ పట్టణం ఛత్తీస్గఢ్ రాష్ట్రంలో భారతీయ హ్యూమన్ రైట్స్ సమితి బిహెచ్ఆర్ సి, డే స్ప్రింగ్ క్రిస్టియన్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ కాలిఫోర్నియా యూఎస్ఏ వారు సంయుక్తముగా నిర్వహించిన డాక్టరేట్ ప్రదానోత్సవంలో సోషల్ సర్వీస్ విభాగంలో డేస్ప్రింగ్ ఇంటర్ నేషనల్ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ అవార్డును డిసియు చాన్సులర్ డాక్టర్ థామస్ జేమ్స్ పిహెచ్ డి చేతుల మీదుగా



డాక్టరేట్ అవార్డును అందుకున్న జూగుంట్ల శ్రీనివాసరావు పాల్గొన్న యూనివర్సిటీ డైరెక్టర్స్, బిహెచ్ఆర్ సి చైర్మన్ తదితరులు పాల్గొన్నారు

# భారతరత్న పి.వికి విముక్తి... లేదా?

### దశాబ్ద కాలంగా ముసుగు తీయని పి.వి నరసింహారావు విగ్రహం

### పి.వి విగ్రహానికి ముసుకు తొలగించాలని ప్రజల విజ్ఞప్తి



మధిర :సూర్య (మేజర్ న్యూస్) : పి.వి అంటే తెలియని తెలుగోడు, భారతీయుడు లేరు..... ప్రస్తుతం ఆయన మరణాంతరం భారత ప్రభుత్వం భారతరత్నతో సత్కరించిన మాట కూడా తెలిసిందే.అలాంటి పి.వి కి మధిరలో నిరాదరణ ఎందుకు అని ప్రజల ప్రశ్నిస్తున్నారు. పాములపర్తి వెంకట నరసింహారావు( పి.వి ) మన మాజీ ప్రధాని మాత్రమే కాదు.... ఆయన జీవితంలో ప్రతి పేజీ నేటి తరానికి ఒక పాఠం... ఆయనలో ఎన్నో కోణాలు ఎన్నో పార్శ్వాలు..... ఎందుకంటే ఒకటి కాదు రెండు కాదు 17 భాషలలో అనర్గళంగా మాట్లాడగలిగిన వ్యక్తి పి.వి, ఎంత కృషి చేస్తే ఇలాంటివి సాధ్యమవుతుంది..... ఒక వ్యక్తి ఇలా.... ఎదగడం సాధ్యమా అన్న.... అనుమానాలకు పి.వి. మాట చెబితే అది తొలగిపోతుంది. ఎక్కడో మారుమూల గ్రామములో జన్మించి దేశాన్ని ఏలడం.... అది దక్షిణాది రాష్ట్రానికి చెందిన ఒక నేత దేశ రాజకీయాలను శాసించడం మామూలు మాట కాదు ఆశామాషిక కాదు.అలాంటి భారతరత్న పివికి మధిరలో ఆదరణ లేదంటే కారణం ఎవరు.....? అన్న ప్రశ్న ప్రజలలో చక్కర్లు కొడుతుంది. ప్రధానిగా పి.వి పదవీకాలంలో ప్రపంచ మార్కెట్లో భారత్ కు ద్వారాలు తెరిచింది ఇది ఆర్థిక అభివృద్ధి కొత్త శకాన్ని ప్రోత్సహించింది. భారత విదేశాంగ విధానాన్ని, భాష, విద్యా రంగాలకు ఆయన అందించిన సహకారం క్లిష్టమైన పరివర్తన ద్వారా నడిపించడమే కాకుండా సాంస్కృతిక మేధో వారసత్వాన్ని సుసంపన్నం చేసిన నాయకుడిని ముసుగులో ఉంచితే మనం మన తర్వాత తరాలకి ఎలాంటి మెసేజ్ ఇస్తున్నాం..,. అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు... తీవ్ర సంక్షోభంలో ఉన్న దేశ ఆర్థిక వ్యవస్థను పట్టాలు ఎక్కించిన పి.వి ఆర్థిక సంస్కరణలే ప్రస్తుత దేశాన్ని సుస్థిరం చేశాయనిటంలో ఎలాంటి సందేహం లేదు.... పండితుడు, రాజనీతిజ్ఞుడు అయిన పి.వి దేశానికి వివిధ హోదాల్లో విస్తృత సేవలు అందించారు. అలాంటి మన భారతరత్నకు దశాబ్ద కాలంగా మధిర నడి ఒడ్డులో తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిర్మించబడిన ఆయన విగ్రహానికి ఇంతవరకు ముసుకు తొలగించకపోవడం..... స్థానిక నాయకులు పెద్దలు ఒకసారి ఆలోచించాలని ప్రజలు కోరుతున్నారు..

# సీసీ రోడ్లకు శంకుస్థాపన



ఎర్రుపాలెం సూర్య మేజర్ న్యూస్ :- మండల పరిధిలో డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క నిధుల నుండి ఎన్ఆర్ఈజీఎస్ నుండి మంజూరైన సిసి రోడ్లకు ఎంపీడీవో బి సురేందర్,ఎంపీపీ దేవరకొండ శిరీష,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులతో కలిసి సోమవారం నారాయణపురం గ్రామంలో 4 లక్షలు, ఎర్రుపాలెంలో 5 లక్షలు, కండ్రిక గ్రామంలో 3 లక్షలు మంజూరైన సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బండారు నరసింహారావు శ్రీనివాస్ రెడ్డి, క్లషర్ ఇన్చార్జిలు యన్నం పిచ్చిరెడ్డి, గూడేటి బాబురావు,కంచర్ల వెంకట నరసయ్య,అనుమోలు కృష్ణారావు, సొసైటీ చైర్మన్ వెన్నపూస కృష్ణారెడ్డి,సొసైటీ వైస్ చైర్మన్ కడియం శ్రీనివాసరావు,షేక్ ఇస్మాయిల్, మీడియా ఇంచార్జ్ మల్లెల లక్ష్మణరావు,శీలం వెంకటరామిరెడ్డి, ఎంపీటీసీ దోమందల సామేలు,దేవరకొండ రాజీవ్ గాంధీ,శ్రీనివాస రావు,రావూరి నాగబాబు,బుర్రా వెంకట నారాయణ, దేవరకొండ వెంకట రత్నం, దూపుకుంట్ల పుల్లారావు, వెంకటేశ్వర్లు,దేవరకొండ అనిల్ కుమార్ (ఏసు), నండ్రు జనార్దన్, తక్కెళ్ళపాటి వెంకటేశ్వర్లు, దేవరకొండ ప్రభాకర్ నారాయణపురం గ్రామ అధ్యక్షులు దొమందుల నాగేశ్వరరావు,రాజుపాలెం మాజీ సర్పంచ్ బూసిపల్లి వెంకట రెడ్డి,వేముల శ్రీనివాసరావు, వేముల వెంకటేశ్వరరావు, కర్నాటి సుధాకర్ రెడ్డి, బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి, కృష్ణార్జున రాజు,వెజెండ్ల శ్రీనివాసరావు,పంచాయతీ కార్యదర్శులు ఎన్ నాగేశ్వరరావు, స్రవంతి, అర్చన,రవికుమార్, మండల నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు,యూత్ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.